జీఎస్టీ రద్దు అన్ని వర్గాల ప్రజలకు వరం: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: జీఎస్టీ రద్దు అన్ని వర్గాల ప్రజలకు వరం లాంటిద ని వ్యవసాయ ఉద్యానవనం, పశు సంవర్ధకంపై ఆధారపడిన రైతులంద రూ జీఎస్టీ 2.0 ద్వారా చేకూరే లబ్ధిని వినియోగించుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నా రు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయే 8వేల కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుందని పేర్కొన్నారు. శు క్రవారం సాయంత్రం గుర్రం కొండలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశం ఒక పన్ను అనే సిద్ధాంతం తో రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2017లో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తరువాత అతిపెద్ద ఆర్థిక సంస్కరణ జీఎస్టీ 2.0 అని, దీని ద్వారా 99% వస్తువులకు ధరలు తగ్గుతాయని పేర్కొన్నారు.

..మిగతా 2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం, 4 అక్టోబర్ 2025 | 8 పేజీలు

జీఎస్టీ తగ్గింపు నిర్ణయం చారిత్రాత్మకం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం చారిత్రాత్మకం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. కోడూరు మండలంలో ఎమ్మెల్యే, చిన్న ఓరంపాడులో చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి ట్రాక్టర్ నడిపి ర్యాలీలో పాల్గొని రైతులలో, స్థానిక ప్రజలలో జీఎస్టీ తగ్గింపుపై చైతన్యం తీసుకొచ్చారు.

..మిగతా 2లో

వైభవంగా ముగిసిన వేణుగోపాలస్వామి ఉత్సవాలు

విశాలాంధ్ర-అట్లూరు: మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఉత్సవాల్లో గురువారం రాత్రి శ్రీ వేణుగోపాల స్వామి, రుక్మిణి, సత్యభామ స్వామివారు ఎర్ర చెరువులో తెప్పపై విహరిస్తూ భక్తకోటికి దర్శనమిచ్చారు. ఉదయం ఉభయదారుల ఆధ్వర్యంలో శ్రీ వేణుగోపాల స్వామి మూలవిరాట్టు ఘనంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం ఉభయ వరస రావడంతో అలంకార మండపంలో స్వామివారి ఉత్సవ మూర్తులకు విశేష పూజలను నిర్వహించి, ధూప, దీప, నైవేద్యాలను సమర్పించారు.

..మిగతా 2లో

పాలపిట్ట.. ఏమైందో!

దసరా శుభసూచకంగా కనిపించేది పాలపిట్ట ఏమైందోనన్న ఆందోళన కలిగిస్తోంది. దసరా సందర్భంగా పాలపిట్ట దర్శనం సంప్రదాయం సన్నగిల్లిందిదసరా పండుగ అనగానే పాలపిట్ట గుర్తుకు వచ్చే రోజులు గతం అయ్యాయా? ఒకప్పుడు దసరా రోజున ఆకాశంలో ఎగురుతూ కనిపించే పాలపిట్టను చూసి ప్రజలు మిక్కిలి సంతోషించేవారు. "పాలపిట్ట దర్శనం శుభ సూచకం" అనే విశ్వాసం తరతరాలుగా కొనసాగింది. కానీ ఇటీవలి కాలంలో ఆ దృశ్యం కనిపించకపోవడంతో పల్లెపట్టణాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- విశాలాంధ్ర-పులివెందుల

అడవుల క్షీణత – పక్షుల గూళ్ల నాశనం, పర్యావ రణం మారి పోవడం, అడవులు అక్రమంగా నరికివేయబడటం, వన్యప్రాణి స్మగ్లర్ల అడ్డాగా అడవులు మారిపోవడం వల్ల పాలపిట్ట వం టి పక్షుల జీవనాధారాలు కనుమరుగైపో తున్నాయి. ఒక ప్పుడు పొలాల చుట్టుపక్కల, చెట్ల కొమ్మలపై పాలపి ట్టలు కూర్చుని కనువిందు చేసేవి. కానీ నేటి తరా నికి ఆ అదృష్టం అరుదుగా మాత్రమే దొరుకుతోంది.

సాంస్కృతిక ప్రాధాన్యం

దసరా రోజున పాలపిట్ట దర్శనం కుటుంబానికి శుభం తీసుకువస్తుందని విశ్వసిస్తారు. పంటలు బాగుంటాయని, సంపద కలుగుతుందని పెద్దలు నమ్మకం. ఈ పక్షి ఆకాశంలో చేసే ఎగిరే విన్యాసాలు విజయానికి సంకేతంగా పరిగణిస్తారు. పాలపిట్ట ప్రకృతి అందాన్ని, దసరా ఉత్సవాల పవిత్రతను ప్రతిబింబించే పక్షి. కాబట్టి ప్రతి దసరా రోజున పాలపిట్టను చూడడం శుభ సూచకమని నమ్మకం ప్రజల మనసుల్లో బలంగా నిలిచిపోయింది.

సంప్రదాయం మసకబారుతోంది

పూర్వం దసరా రోజున పాలపిట్టను చూడటానికి పల్లెవాసులు ప్రత్యేకంగా అడవుల దారులు పట్టేవారు. పక్షిని చూసి పిల్లలతో పాటు పెద్దలు కూడా ఆనందభరితులవుతుండేవారు. ఇప్పుడు ఆ సంప్రదాయం పూర్తిగా కనుమరుగవుతోంది. పాలపిట్టను దసరా రోజున ఎగురుతూ చూడడం ఒక కథగా మాత్రమే మిగిలిపోతుందేమోనన్న అనుమానం ప్రజల్లో కలుగుతోంది.

ఒకప్పుడు దసరా పండు గలో శుభ సూచకం గా ఎగిరే పాలపిట్ట ఇప్పు డు కనుమరుగవడం ఆందోళనకర పరిణామం. ప్రకృతి రక్షణకు కృషి చేస్తేనే భవిష్యత్ తరాలు మళ్లీ పాలపిట్టను చూసే అదృష్టం పొందగలవు. లేకపోతే "దసరా రోజున పాలపిట్ట దర్శనం" అనేది ఒక జ్ఞాపకంగా మాత్రమే మిగిలిపోతుంది.

పాలపిట్ట - తెలుగు రాష్ట్రాల ఆభరణం

దసరా పండుగ రోజున ఆకాశంలో ఎగురుతూ కనిపించే అందమైన పక్షి పాలపిట్ట. దీన్ని ఇండియన్ రోలర్ అని కూడా పిలుస్తారు. దీని శరీరంపై ఆకుపచ్చ, నీలి, ఊదా రంగుల సమ్మేళనం కనువిందు చేస్తుంది. ప్రత్యేకంగా ఎగిరే వేళ దీని రెక్కలపై మెరుస్తున్న నీలి వెలుగు మనసును కట్టిపడేస్తుంది. తెలుగు రాష్ట్రాలకు పాలపిట్ట రాష్ట్ర పక్షి. దసరా రోజున ఈ పక్షిని చూడటం శుభమని మన పెద్దలు నమ్ముతారు. అందుకే దసరా వేళలో ఆకాశాన్ని ఆసక్తిగా గమనించే సంప్రదాయం ఉంది.

పురాణ కథనం

పురాణాల ప్రకారం, ఒకప్పుడు రాజా పరమేశ్వరుడు తపస్సు చేస్తుండగా దేవతలు ఆయన తపస్సు భంగం చేసేందుకు ఒక పక్షిని పంపించారు. ఆ పక్షి వర్ణరంజితంగా, మనసు దోచుకునేలా ఉండేది. కానీ ఆ రాజు మనసు స్థిరంగా ఉంచుకున్నాడు. చివరికి ఆ పక్షిని దేవతలు ఆశీర్వదించి, ఆకాశంలో ఎగిరే ప్రతిసారీ శుభాన్ని ప్రసాదించే శక్తి ఇచ్చారని చెబుతారు. అదే పక్షి పాలపిట్టగా ప్రసిద్ధి చెందిందని పురాణ విశ్వాసం.

..మిగతా 2లో

ఖైదీలు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి
- పురుషుల కేంద్ర కారాగారం, ప్రత్యేక మహిళా కారాగారాలను పరిశీలన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు సత్ప్రవర్తనను అలవర్చుకుని మంచి పౌరులుగా మారాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. శు క్రవారం స్థానిక కేంద్ర కారాగారంలో జైళ్లశాఖ ఆధ్వర్యంలో బోర్డ్ ఆఫ్ విజిటర్స్ మీటింగ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ సెషన్ జడ్జ్ యామిని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాబా ఫక్రుద్దీన్లు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఖైదీల సంక్షేమానికి ఎనలేని ప్రాధాన్యతను ఇస్తూ ఎన్నో వసతులను కల్పించిందన్నారు. క్షణికావేశంలో నేరం చేసి ఇక్కడకు ఖైదీలుగా వచ్చిన మీరు ప్రాయశ్చిత్తంతో పరివర్తన చెందాలన్నారు. గతమంతా మర్చిపోయి ఇక్కడ నుండి విడుదలయ్యాక ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్ధిని అందుకుని హుందాగా జీవిస్తూ.. సమాజంలో గౌరవ ప్రతిష్టలను పొందాలన్నారు. విద్య ఐతరుతతో, ఎలా మాట్లాడాలి.. ఎలా నడుచుకోవాలి, కోపం వచ్చినప్పుడు ఆ కోపాన్ని మనలోనే ఎలా అణచుకోవాలి అన్న సంస్కారం నేర్పిస్తుందన్నారు.

..మిగతా 2లో

నకిలీ మద్యం స్వాధీనం

- అదుపులో 9మంది మద్యం తయారీ దారులు, మద్యం షాపు ఓనర్
- భారీగా మద్యం షాపుల్లో నకిలీ మద్యం అమ్మకాలు
- ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-ములకలచెరువు: ములకలచెరువు మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న నకిలీ మద్యం స్థావరాన్ని ఎక్సైజ్ పోలీస్ అధికారులు గుట్టు రట్టు చేశారు. రూ. 1. 75 కోట్ల విలువ చేసే నకిలీ మద్యాన్ని వాటిని తయారు చేసే పరికరాలను, నకిలీ మద్యం తయారు చేస్తున్న 9 మందిని, నకిలీ మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్న ఓ బ్రాందీ షాపు యజమాని, ఓ బెల్ట్ షాపు నిర్వహిస్తున్న నిర్వాహకుడిని అదుపు లోకి తీసుకున్నారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి పత్రికలకు వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. ములకలచెరువు మండల కేంద్రంలోని

..మిగతా 2లో

క్లుప్తంగా

వధూవరులను ఆశీర్వదించిన తులసి రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల వి జె ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం వీరపునా యునిపల్లి మండలం గడ్డంవారిపల్లి గ్రామా నికి చెందిన సోమా పుల్లారెడ్డి దంపతుల కుమారుడు భార్గవ రెడ్డి, వీరపనాయినిపల్లి మండలం బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శివ గంగిరెడ్డి దంపతుల కుమార్తె భవ్య గాయత్రిల వివాహం శాస్త్రోక్తంగా, వైభవం గా జరిగింది .ఈ వివాహ వేడుకలో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికారి పద్ధతి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రమణ, నాగ రాజు, రమేష్ దేవత నాగరాజు ,నూర్ భా షా తదితరులు పాల్గొన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాలలో భార్యాభర్తల సంబంధం అతి పవిత్రమైనదని ఈ బంధానికి వివాహం చట్టబద్ధత సామాజిక భద్రత కల్పిస్తుందని అన్నారు.

గంగాభవాని అమ్మవారిని దర్శించుకున్న ఇన్ఛార్జ్ చమర్తి

విశాలాంధ్ర-సిద్దవటం: సిద్దవటం మండ లం విజయదశమి పండుగ పురస్కరించు కుని టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇన్ఛార్జ్ చ మర్తి జగన్మోహన్‌రాజు ఆలయాలను సంద ర్శించారు. సిద్దవటం మండలం మాధవరం -1 గ్రామపంచాయతీ బంగారుపేటలోని శ్రీ గంగాభవాని అమ్మవారిని ఒంటిమిట్ట అమ్మవారి శాల నందు శ్రీ కన్యకా పరమే శ్వరి అమ్మవారిని, ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన ఆంజనేయస్వామి దర్శించు కుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఆయనకు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, ఒంటిమిట్ట మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహా రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీర భద్రుడు, ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణా రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ రామానాయుడు లాయర్ ఆదినారా యణ బొబ్బిలి రాయుడు, కరెంట్ రమణ, స్థానిక యువకులు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ఎంఏ సోషియాలజీలో గోల్డ్ మెడల్ సాధించిన ఖైదీని ఆయన అభినందించారు. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జ్, యామిని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బాబా ఫక్రుద్దీన్ మాట్లాడు తూ నేర ప్రవృతిని విడనాడి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారవ్వాలన్నా రు. కారాగారాలలో చదువుకోవడానికి ఆసక్తి ఉన్న ఖైదీలు.. తాము చదువుకోవాలని ఇక్కడ అధికారుల ద్వారా మాకు దరఖాస్తు చేసుకుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా విద్యను అభ్యసించుకోవడానికి సహాయం అందిస్తామన్నారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. ముందుగా జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, ఎస్పీలతో కలిసి ఖైదీల వీడియో కాన్ఫరెన్స్ ఈ ములకత్ హాలును పరిశీలించారు. అనంతరం ఖైదీలకు అందుతున్న వైద్యసేవలు తదితర అంశాలపై డాక్టర్లతో మాట్లాడారు. వంటశాలలను పరిశీలించి ఖైదీలు టైం ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలు తయారు చేసిన వస్తువులను, వర్కుషాప్ లను జిల్లా కలెక్టర్, జడ్జి,ఎస్పీ ఆసక్తిగా తిలకించారు. బోర్డ్ ఆఫ్ విజిటర్స్ సభ్యులుగా ఉన్న జిల్లా అధికారులతో కేంద్ర కారాగారంలో ఉన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో పురుషుల కేంద్ర కారాగారం, పర్యవేక్షణ అధికారి కె.రాజేశ్వరరావు, మహిళా కారాగారం పర్యవేక్షణ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, కృష్ణవేణి, సివిల్ సర్జన్ నవీన్, బోర్డ్ ఆఫ్ విజిటర్స్ మీటింగ్ సభ్యులు, ఖైదీల సంక్షేమానికి కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ రద్దు అన్ని వర్గాల ప్రజలకు వరం: కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పిం చేందుకు నెలరోజులపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. ఒక్కో వారం ఒక్కో ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ వారం వ్యవసాయ పరికరాలు ఉద్యాన పంటలకు ఉపయోగించుకునే పరికరాలు, ట్రాక్టర్లు, వంటి వస్తువులపై రైతులకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో తెలియజేయడానికి అవగా హన కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తోందన్నారు. మూడో వారంలో మానవ వనరులకు జీఎస్టీ 2.0 ఏ విధంగా ఉప యోగపడుతుంది నాలుగో వారంలో పర్యా టకం వంటి వాటిపై ఖర్చు పెట్టే వారికి ఏ విధంగా లభించే కోరుతుందో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, గుర్రంకొండ మండల తాసిల్దార్, ఎంపీడీవో, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన వేణుగోపాలస్వామి ఉత్సవాలు

అనంతరం హస్వ వాహనంపై ఊరేగింపుగా ఎర్ర చెరువు వద్దకు చేరుకోగ పారవేటు కార్యక్రమం ముగించుకుని ఉత్సవ విగ్రహాలను తెప్పలపై ఎక్కించి పుష్కరిణిలో ప్రదక్షిణలు చేశారు.తెప్పలపై స్వామివారిని దర్శించుకొనేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు. బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి, డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, బద్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న లు తెప్పోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం రితిష్ రెడ్డి, విజయమ్మ, సూర్యనారాయణ రెడ్డి, రోశన్న లను ఆలయ ధర్మకర్త నందగోపాల్ రెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి లు శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఉత్సవ మూర్తులను కొండూరు వీధుల్లో బాజాభజంత్రీల నడుమ ఊరేగించారు.తెప్పోత్సవంతో కొండూరు శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోనిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు ముగిసాయి. ఉభయదారులు,ఆలయ ధర్మకర్త బోవిళ్ళ నందగోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ బోవిళ్ళరామకృష్ణారెడ్డి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోవిళ్ళ అమర్నాథ్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి రిటైర్డ్ ఉపాధ్యాయుడు పాల్గొన్నారు. ఈసారి బ్రహ్మోత్సవాలకు భక్తుల హాజరు బాగా పెరిగినట్లు నందగోపాల్ రెడ్డి తెలిపారు.రథోత్సవానికి, పుష్పపల్లకి సేవకు, హస్వ వాహన సేవకు, తెప్పోత్సవానికి అధికసంఖ్యలో భక్తులు విచ్చేశారు.

నమ్మకానికి ప్రతిరూపమే జేయస్ బ్రదర్స్ గోల్డ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నమ్మకానికి బాధ్యతకు ప్రతిరూపమే మా జే యస్ బ్రదర్స్ గోల్డ్ సంస్థ అని ఫౌండర్ జ్యోతీశ్వర నాయుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఆవుల వెంకటరమణారెడ్డి లు తెలిపారు. నగరంలోని వై జంక్షన్ సర్కిల్ వద్ద నూతనంగా బ్రాంచ్ ను ఏర్పాటు చేసిన జెఎస్ బ్రదర్స్ గోల్డ్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫౌండర్ జ్యోతీశ్వర నాయుడు మాట్లాడుతూ భద్రతతో కూడిన లావాదేవీలు, గౌరవంతో కూడిన సేవలను అందించడమే జేఎస్ బ్రదర్స్ గోల్డ్ లక్ష్యమని జ్యోతీశ్వర నాయుడు తెలిపారు. జెఎస్ బ్రదర్స్ గోల్డ్ సంస్థ నూతన బ్రాంచ్ ను మేనేజింగ్ డైరెక్టర్ ఆవుల వెంకటరమణారెడ్డి గురువారం ప్రారంభించడం జరిగింది.

పాలపిట్ట ఏమైందో..?

మొదటి పేజీ తరువాయి

నిపుణుల ఆందోళన

ప్రకృతి ప్రేమికులు చెబుతున్నట్లుగా, పాలపిట్టల సంఖ్య తగ్గిపోవడం పర్యావరణ అసమతుల్యతకు సంకేతం. జీవవైవిధ్యాన్ని కాపాడకపోతే ఇంకా ఎన్నో పక్షులు మన కళ్ల ముందే కనుమరుగవుతాయంటూ వారు హెచ్చరిస్తున్నారు. పక్షుల గూళ్లను కాపాడటం, చెట్లను నాటడం, వన్యప్రాణి రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయడం మాత్రమే ఈ పరిస్థితికి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

నకిలీ మద్యం స్వాధీనం

మొదటి పేజీ తరువాయి

సబ్ స్టేషన్ వద్ద గతంలో దాబా నిర్వహిం చేవారు. గత సంవత్సర కాలంగా దాబా సక్ర మంగా జరగకపోవడంతో దాబాను బ్రాందీ షాపు గోడౌన్‌కు వాడుకుంటున్నారు. అయి తే గోడౌన్లో నకిలీ మద్యం తయారు చేస్తూ బ్రాందీ షాపులకు సరఫరా జరుపుతూ భారీ గా నకిలీ మద్యం అమ్మకాలు జరుపుతున్నట్లు ఎక్సైజ్ శాఖకు సమాచారం రావడంతో, గత మూడు రోజుల నుండి తంబళ్లపల్లి నియోజ కవర్గంలోని ములకలచెరువు పరిసర ప్రాంతా లలో ఎక్సైజ్ సిబ్బంది సంచరిస్తూ నకిలీ మ ద్యం తయారు చేస్తున్న గోడౌన్ పై శుక్ర వారం మధ్యాహ్నం ఒక్కసారిగా దాడి చేశా రు. ఈ దాడిలో నకిలీ మద్యం తయారు చేస్తున్న తమిళనాడుకు చెందిన నలుగురు, విశాఖపట్నం చెందిన ఒకరు, ఒరిస్సాకు చెందిన ఇద్దరు, నర్సీపట్నంకు చెందిన ఒక రిని అదుపులోకి తీసుకున్నారు. అదేవిధంగా పిటిఎం మండలంలో నిర్వహిస్తున్న ఆంధ్ర వైన్స్ షాపులు ఈ నకిలీ మద్యం బాటలను గుర్తించడంతో మద్యం షాపు యజమాని, టిడిపి నాయకుడు సురేంద్రనాయుడుని ఎ క్సైంజి పోలీసులు అదుపులోకి తీసుకున్నా రు. అదేవిధంగా గోడౌన్లో ఉన్నటువంటి స్పిరిట్ క్యాన్లు, మిషన్లు, మద్యం బాటిళ్లకు అతికిచ్చే లేబుల్ పేపర్లను,స్వాధీనం చేసుకున్నారు. తయారుచేసిన నకిలీ మద్యాన్ని సరఫరా చేసే బొలెరో వాహనాన్ని ఎక్సైంజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గోడౌను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైంజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు తెలిపారు. చాలా రోజులుగా ఈ గోడౌన్ లో నకిలీ మద్యం జరుగుతున్నట్లు తెలిపారు. అనేక బ్రాందీ షాపులకు ఈ నకిలీ మద్యం సరఫరా అవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని మద్యం షాపులను ఈ ప్రాంతంలో సోదాలు నిర్వహించగా, పిటీఎం మండలంలోని ఆంధ్ర వైన్స్ దుకాణంలో నకిలీ మద్యం దొరకడంతో షాపును యజమాని సురేంద్ర నాయుడు ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు అదే విధంగా ములకలచెరువులోని ఓ వైన్ షాప్ కు యజమానిని కూడా అదుపులోకి తీసుకుంటున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున జరుగుతున్న నకిలీ మద్యంపై మరిన్ని సోదాలు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలోని మద్యం దుకాణాలు, బెల్ట్ షాపులలో పెద్ద ఎత్తున నకిలీ మద్యం అమ్మకాలు జరుపుతు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నకిలీ మద్యం దారులపై కొరడా ఝులిపించకపోతే మద్యం సేవించే ప్రజలు నష్టాల ఊబిలో కురుకుపోయి ప్రమాదం ఉంది. ఈ దాడులలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు ఎక్సైంజ్ సూపరింటెంట్ అన్నమయ్య జిల్లా మధుసూదన్, ఏ ఈ ఎస్ జోగేంద్ర, సిఐలు నీలకంఠేశ్వర్ రెడ్డి, కిషోర్, జుబేర్ అహ్మద్, డిటిఎఫ్ సిఐ ఎల్లయ్య, ఎస్సైలు జబీబుల్లా, సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపు నిర్ణయం చారిత్రాత్మకం

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజల ఆర్థిక శ్రేయస్సు,వ్యాపారాల అభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వం జీఎస్టీ ని తగ్గించిందన్నారు. సూపర్ జీఎస్టీ ఫలాలు ఇంటింటికీ అందాలన్నారు. జీఎస్టీ వలన ప్రజలకు ఏ రంగాలలో ఎంత మేలు జరుగుతోందన్నది స్పష్టంగా అర్థమయ్యేలా ముమ్మర ప్రచారం చేపట్టాలన్నారు. తహశీల్దారు కోనేటి అమర్ నాథ్, ఎంపిడిఓ ఆర్ నాగిరెడ్డి,ఏడిఏ ఎస్ మణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పగడాల వరలక్ష్మి, సర్పంచ్ కారుమంచి సంయుక్త, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర, పోతురాజు నవీన్, నార్జాల హేమరాజ్, పగడాల చంద్రశేఖర్, వెంకటేష్, శేఖర్, సుబ్బరామిరెడ్డి, మద్దిన గిరినాయుడు, కోడి మణి, రవికుమార్ రాజు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా పారువేట ఉత్సవం



విశాలాంధ్ర-రాజంపేట: పట్టణంలో శరన్నవ రాత్రి సందర్భంగా పది రోజుల పాటు ఉత్సవాలను అత్యం త వైభవపేతంగా నిర్వహిం చారు. గురువారం విజయద శమి సందర్భంగా పట్టణం లోని ఈ కన్యకా పరమే శ్వరిని రాజరాజేశ్వరిగా అత్యంత వైభవంగా అలం కరించి పారువేట శమీ దర్శనం ఉత్సవం నిర్వహించారు.అమ్మవారు ఆయు ధాలు ధరించి వాటిని జమ్మి చెట్టు వరకు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్స వం ఉమ్మడి జిల్లాలో ప్రొద్దుటూరు తర్వాత రాజంపేట రెండవదిగా ప్రసిద్ధిగాంచింది. ఈ ఉత్సవాల లో వివిధ రకాలైన ఆకృతులలో తయారు చేసిన భారీ బాణాసంచా, వివిధ రకాలైన సాంస్కృతి కార్యక్రమాలు చూసేం దుకు ఇతర ప్రాంతాల నుండి భక్తులు విశేషంగా పాల్గొ న్నారు. అమ్మవారు పట్టణంలోని పాతబస్టాం డ్ చేరుకోగానే భారీ ఎత్తున బాణాసంచా పేల్చారు. అలాగే చౌడేశ్వరి అమ్మ వీర చౌడేశ్వరి అలంకరణలో పట్టణంలోని పలు వీధులలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. శు క్రవారం పట్టణంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ని ఊంజల సేవ నిర్వహించి వసంతోత్సవాలను నిర్వహించారు.

మండల అభివృద్ధికి సహకరించాలి ఎంపీపీ మేడా

విశాలాంధ్ర-నందలూరు: అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి కోరారు. శుక్రవారం మం డల అభివృద్ధి కార్యాలయ సభా భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, ఉపాధి, డ్వాక్రా, పంచాయతీరాజ్, విద్యుత్, వ్యవసాయ సమస్యల గురించి, ప్రభుత్వ సంక్షేమ పథ కాల గురించి చర్చించారు. నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులకు తీర్మానం ఇవ్వకపోవడంతో ఇతర పంచాయతీలలో ఆ పనులను చేపట్టవలసి

వస్తుంది, గ్రామ సభలకు ఎంపీటీసీలకు ఆహ్వానం లేదని ఎంపీటీసీలు పంచాయతీ సెక్రెటరీ ని ప్రశ్నించారు. అభివృద్ధి పనులకు సర్పంచ్, సెక్రెటరీ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణన్, తాసిల్దార్ అమరేశ్వరి,ఎంపీటీసీలు,మండల్ కో ఆప్షన్ సభ్యుడు, సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.

నేడు వాహన మిత్ర పథకం నగదు పంపిణీ

విశాలాంధ్ర-కలికిరి: వాహన మిత్ర పథకం నగదు పంపిణీని శనివారం ఉదయం 10 గంటలకు తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వాహనమిత్ర పథకం ద్వారా నగదు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున పీలేరు నియోజకవర్గం లోని రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గసభ్యులు, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ ఛైర్మన్ మరియు డైరెక్టర్లు, సింగలవిండో చైర్మెన్లు మరియు డైరెక్టర్లు, క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జిలు, నల్లారి అభిమానులు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరు కావాలని కోరారు.

సురేంద్ర రెడ్డికి ఎమ్మెల్యే నివాళి

మాజీమంత్రి పెద్దిరెడ్డి, మాజీ ఏపీ డైరెక్టర్ హరీష్ రెడ్డి నివాళి

విశాలాంధ్ర-పీలేరు: సదుం మండలం, ఊటుపల్లి గ్రామానికి చెందిన తాతగారి సురేంద్ర రెడ్డి (రిటైర్డ్ హెడ్ మాస్టర్) శుక్రవారం మరణించారు. ఈ వార్త తెలుసుకున్న వెంటనే మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి ఊటుపల్లి గ్రామానికి చేరుకుని, వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సురేంద్ర రెడ్డి గ్రామంలో ఎంతో గౌరవనీయులు. ఉపాధ్యాయునిగా పనిచేసిన సమయంలో అనేక మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు. మాజీ ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి మాట్లాడుతూ సురేంద్ర రెడ్డి మా కుటుంబ పెద్దలతో చాలా సన్నిహిత సంబంధాలు కలిగిన వారు. ఆయన ఎల్లప్పుడూ మంచి మార్గదర్శకత్వం చూపేవారు. ఆయన మరణం మా అందరికీ వ్యక్తిగతంగా కూడా చాలా బాధాకరం. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఈ కష్టకాలంలో మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి, పెద్దిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, రాజన్న, కృష్ణాంజనేయులు, గండబోయినపల్లి శీన, ప్రసాద్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, బంధువులు, అనేకమంది గ్రామస్తులు పాల్గొనివాళులర్పించారు.

క్యూఆర్ కోడ్‌ని ప్రారంభించిన వైఎస్ఆర్సిపి నాయకులు

విశాలాంధ్ర-కలికిరి: పీలేరు నియోజకవర్గం కలికిరి మండలంలో అన్యాయానికి, అక్రమాలకు గురి అవుతున్న వైయస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తల కోసం రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ను అందరు ఉపయోగించుకోవాలని కలికిరి మండలం కన్వీనర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఇక్బాల్ అహ్మద్, తిమ్మారెడ్డి, ఎన్‌టిడి హరి, మాసూమ్ రఫీ, మండల నాయకులు, రత్నశేఖర్ రెడ్డి, మధు రెడ్డి, శివాజీ, హనీఫ్, రియాజ్, అహ్మద్, ముని రామయ్య, ధనుంజయ ద్వారకనాథరెడ్డి, రఘు, అశోక్ ఇస్తియాక్, శామ్యూల్, కలికిరి మండల సోషల్ మీడియా అధ్యక్షుడు వి.భాను ప్రకాష్, మల్లికార్జున, భాస్కర్ రెడ్డి, సునీల్ రెడ్డి, జావిద్, కేవీఎమ్ఆర్ బావజన్, ఓబుల్ రెడ్డి, సీఏం అలీ, పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పీలేరు: అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఎం ఆర్ పి ఎస్ అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి అందుకోట వెంకటేష్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూఉమ్మడి చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వెదురు కుప్ప మండలం కేవలం పేట కేంద్రంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను గుర్తించి వారు ఎంతటి వారైనా సరే చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో మరెక్కడ పునరావృతం కాకుండా పోలీస్ వ్యవస్థ దీనిపై పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దుండగులపై చర్య తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకత్వంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

పిహెచ్‌సి వైద్యుల సమ్మెకు ఆశా యూనియన్ మద్దతు

జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు చేస్తున్న సమ్మెకు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) కడప జిల్లా సమితి సంపూర్ణమైన మద్దతును ప్రకటించింది. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి వేణుగోపాల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యు. మరియమ్మ, కే.కల్పన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యుల పీజీ ఇన్ సర్వీసును కొనసాగించాలని, ట్రైబల్ అలవెన్స్, 2020 బ్యాచ్ నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, కాల పరిమితితో కూడిన ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్న తరువాత పీహెచ్‌సీల్లో పనిచేసే వైద్యులకు ప్రత్యేక రిజర్వేషన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం అర్హత సాధించేందుకు ఇన్ సర్వీస్ కోటను క్లినికల్ కోటాలో 30% నాన్ క్లినికల్ కోటాలో 50 శాతం అమలు చేసే వారిని తెలిపారు. ప్రభుత్వం దీన్ని సవరిస్తూ క్లినికల్‌లో 15% నాన్ క్లినికల్ కోటాలో 30 శాతానికి కుదించిందన్నారు. పీజీ పూర్తి చేసిన వైద్యుల ఖాళీలను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పీజీ ఇన్ సర్వీస్ కోట పునరుద్ధరణ, నిర్దిష్ట కాల పరిమితిలో ప్రమోషన్లు, గిరిజన, సంచార చికిత్స అలవెన్సులు తదితర సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించి సమ్మెను విరమింప చేసి రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న క్రమంలో ప్రజల ఆరోగ్యాలను, ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. వైద్యుల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని లేనియెడల ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వైద్యులు చేస్తున్న ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ప్రత్యక్ష ఆందోళనకు వెళ్ళవలసి వస్తుందని ప్రభుత్వం కళ్లు తెరిచి వైద్యుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జిల్లా కోశాధికారి సి అమ్ములు, జిల్లా ఉపాధ్యక్షులు వరలక్ష్మి బాలకులాయమ్మ, జయమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలో జీఎస్టీ తగ్గింపుపై ట్రాక్టర్లతో ర్యాలీగా ఈడిగపల్లె సచివాలయం 2 నుండి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి టిఎస్‌పి కాంప్లెక్స్ వరకు అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమాన్ని తహసిల్దార్ మెహబూబ్ చాంద్ తోపాటు మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మండల అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డి,కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు జీఎస్టీ 2.0 తగ్గింపుపై అవగాహన కల్పించారు. రైతులకు ట్రాక్టర్లు, టైర్లు మరియు వాటి విడిభాగాలపై జీఎస్టీ తగ్గించడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు ఖర్చు గణనీయంగా తగ్గుతుందని తెలియపరచడం జరిగింది. అదేవిధంగా డ్రిప్పు మరియు స్ప్రింగ్ పై 5% శాతం జీఎస్టీ నీ సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. ఆరు లక్షల విలువ చేసే ట్రాక్టర్ మీద ఇప్పుడు 42 వేల రూపాయలు ఆదా అవుతుందని తెలియపరిచాము. అలాగే ట్రాక్టర్ల పై గతంలో 12% జీఎస్టీ ని,ఇప్పుడు5% వరకు జీఎస్టీ అంటే 7% వరకు పొదుపు అదేవిధంగా ట్రాక్టర్ల విడిభాగా లైన టైర్లు, హైడ్రాలిక్ పంపులు మీద 13 % వరకు పొదుపు ఉందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మెహబూబ్ చాంద్, ఎంపీడీవో ఎస్ సుధాకర్ రెడ్డి,ఏఓ మెహబూబ్ భాష, కూటమి నాయకులు, శివరాం నాయుడు, ప్రసాద్ రాజు, రామ శ్రీనివాస్, దామోదర్ నాయుడు, రైతులు, ఆర్ఎస్కే సిబ్బంది ఏ.పీ.సి.ఎన్.ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-కలికిరి: రాష్ట్ర మాల మహానాడు అధికార ప్రతినిధిగా కలికిరి లోని హరి డిమాండ్ చెస్తూ చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం దళం పేటలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి నా సతీష్ నాయుడుతో పాటు అతను అనుచరులను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని మాల మహానాడు తరపున మేము డిమాండ్ చేస్తున్నాము కూటమి ప్రభుత్వములో దళితులపైన దళిత నాయకులు పైన విచ్చలవిడిగా దాడులు చేస్తూ కూటమి ప్రభుత్వం నాయకులు చనక ఆనందాన్ని పొందుతున్నారు. దళితులంతా ఏకమై కూటమి ప్రభుత్వానికి కూటమి నాయకులకు సరైన బుద్ధి చెబుతారని తెలియజేస్తున్నాను. ఈరోజు సాక్షాత్తు భారత రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ కు కూటమి ప్రభుత్వములో రక్షణ లేకుండా పోయింది. అంబేద్కర్‌కి రక్షణ కల్పించలేని ఈ కూటమి ప్రభుత్వం దళితులకు ఎంత మాత్రమూ రక్షణ కల్పిస్తుందని మాల మహానాడు సంఘము తరపున నేను డిమాండ్ చేస్తూ అడుగుతున్నాను. చింతపర్తి సహదేవ రామకృష్ణ ఎం.సహదేవయ్య, శ్రీనివాసులు, గంగాధర, చంద్ర, హరి, గిరి, కృష్ణయ్య పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట మున్సిపాలిటీ 27 వ వార్డు ఇండిపెండెంట్ కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ, సినీ దర్శకుడు గాడి శివమణి రెడ్డి విజయదశమి పండుగను పురస్కరించుకొని అమరావతిలోని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ సమక్షంలో బిజెపిలో చేరడం జరిగింది. వీరికి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఆహ్వానం మేరకు పార్టీలో బిజెపిలో చేరడం జరిగిందని రాఘవేంద్ర వర్మ తెలియజేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో ప్రపంచ స్థాయి దేశంగా ఎదుగుతున్న క్రమంలో ప్రతి ఒక్కరం ఆయనకి సహకరించి దేశాభివృద్ధిలో భాగం కావాలని ఆశించి బిజెపి పార్టీలో చేరడం జరిగిందని శివమణి రెడ్డి తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ బిజెపిలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కేటాయిస్తామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ కౌన్సిలర్ రేనాటి రాఘవేంద్ర వర్మ, శివమణి రెడ్డికి యువతలో మంచి ఫాలోయింగ్ ఉందని వీరిని పార్టీలోకి ఆహ్వానించడం శుభ పరిణామం అన్నారు. కౌన్సిలర్ రాఘవేంద్ర వర్మ, శివమణి రెడ్డి మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో బిజెపి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, గుంటూరు జిల్లా జడ్పీ చైర్మన్ పాతూరు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్దిదారులు ఇంటికొరకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-బద్వేల్: బద్వేల్ పురపాలక కార్యాలయం నందు కమీషనర్ హౌసింగ్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పీఎంఏవై 2.0 అంగికార్ - 2025 పథకంకింద బద్వేల్ పురపాలక సంఘం నందు అర్హత గల ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవలెనని అంగికార్ - 2025 కింద ఇంటి కొరకు అర్జీలు నమోదు చేసుకొనుటకు సిద్దవటం రోడ్ లోని హౌసింగ్ కార్యాలయం నందు సంప్రదించి నమోదు చేసుకోవచ్చును.గతంలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమం నందు లేఅవుట్ లలో ఇంటి స్థలం వచ్చి ఇల్లు మంజూరు కాని వారు స్వంత హౌస్ సైట్ అనగా రిజిస్ట్రేషన్ సైట్, డికెటి పట్టా (అనుబంధ ఫారం వాళ్ళ పేరుపైన కూడా డుప్లికేట్ నివారించుటలో భాగముగా ఉండాలి.) స్థలం కలిగి ఉండి ఇల్లు కట్టుకోదలచిన వారుయూనిట్ కాస్ట్ 2.50 లక్షలు బిసి ఎస్సీ లకు అదనంగా 50,000 ఎస్ టి లకు 75000 అందించ బడును. పీఎంఏవై 1.0 కింద ఇల్లు మంజూరైన వారు తొందరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవలెను గతంలో పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో లబ్దిదారులై వుండకూడదు. ఈ సమీక్ష సమావేశంలో హౌసింగ్ డిఈఈ లక్ష్మి స్వామి రెడ్డి హౌసింగ్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్ఆర్ సీపీ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గం వైసీపీ నాయకులు దండు జగన్ మోహన్ రెడ్డి,సుంకర చక్రధర్, షాకీర్, మహిళా నాయకురాలు మహితనంద్ తదితరుల ఆధ్వర్యంలో వైయస్ఆర్ సీపీ డిజిటల్ బుక్ యాప్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది కూటమి ప్రభుత్వం వచ్చాక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలు, వేధింపులు, కష్టలు మరియు తప్పుడు కేసులకు సమాధానంగా మన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి వైయస్ఆర్ సీపీ డిజిటల్ బుక్ ను ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలను రికార్డ్ చేయవచ్చు మరియు సాక్ష్యంగా నిలుపవచ్చు.

సంక్షిప్త వార్తలు

ఆర్టీసీ బస్సు -బైక్ ఢీ

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని మడితాడులోని మద్దెలవంక ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. వేక్తికి తీవ్ర గాయాలు అయాయి. వివరాలోకి వెళ్ళితే ఆర్టీసీ బస్సు రాయవరం నుండి రాయచోటికి వెళుతున్న బస్సును, మడితాడు నుండి రాయవరం ఎపు వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డడు, ద్విచక్ర వాహనదరుడు మడితాడు పంచాయతీ చండ్రాజుగారిపల్లికి చెందిన సుధాకర్(55) స్థానికులు గాయపడిన వ్యక్తిని రాయచోటి ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం తెలిపారు.

సంతకాల సేకరణ

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: 'ఓట్ చోర్ -గద్దిఛోడ్' సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15వరకు జాతీయ స్థాయిలో ఉద్యమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీకి మద్దతుగా, పిసిసి ఆదేశాల మేరకు నెల రోజుల పాటు గడప గడపకు తిరిగి సంతకాల సేకరణ ఉద్యమాన్ని రాయచోటి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్ ఆధ్వర్యంలో గురువారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఏజీ గార్డెన్, రాయుడు కాలనీ ప్రాంతంలో ఓట్ల చోరీకి వ్యతిరేకంగా 5కోట్ల సంతకాల సేకరణలో భాగంగా ఆ కార్యక్రమంలో విస్తృతంగా అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజులు భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాజుల భాస్కర మాట్లాడుతూ నెల రోజుల పాటు గడప గడపకు తిరిగి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపట్టాలని ఏఐసీసీ కోరింది. ఆ మేరకే ఓట్ల చోరీకి వ్యతిరేకంగా 5 కోట్ల సంతకాల సేకరణ చేయాలని తెలిపింది. అందుకే ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టామని చెప్పారు. డిసిసి అధికార ప్రతినిధి మనసూర్ అలీ ఖాన్, చీఫ్ సెక్రటరీ అమీర్, చెన్న కృష్ణ,నాగార్జున, దర్బార్, సుగుపల్లి సల్మాన్, వీరబల్లి స్వామి, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర-మదనపల్లె: లారీ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి మదనపల్లె మండలంలో జరిగింది. తాలుకా పోలీసుల కథనం మేరకు.. పుంగనూరుకు చెందినముని లక్ష్మమ్మ(50) అలియాస్ చిన్న పాప సొంత పనిపై మదనపల్లె మండలం, వలసపల్లె దగ్గరున్న కాలనీకి బయల్దేరింది. పుంగనూరు రోడ్డులోని గ్రీన్ వ్యాలీ స్కూల్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో అటుగా వెళ్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

చంద్రబాబు దళిత ద్రోహి

- కూటమి సర్కార్‌లో దళితులపై నిత్యం దాష్టీకాలే
- మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్మెన్ పులి సునీల్ కుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని, అంబేద్కర్ భావజాలంపై టీడీపీ ఆది నుంచి విషం చిమ్ముతోందని పులి సునీల్ కుమార్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు పాలనలో నిత్యం దళితులపై దాష్టీకాలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు అపచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లాలోని వెదురుకుప్పం మండలం దేవళంపేటలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ మూకలు నిప్పు పెట్టాయని అన్నారు. ఈ ఘటనకు కారకుడైన టీడీపీ నేత సతీష్‌నాయుడిని తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే... గతంలో చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టకూడదని టీడీపీ నేత సతీష్ నాయుడు అడ్డుకున్నాడు. అయినా స్థానికంగా ఉన్న దళితులు ధైర్యం గా ముందుకు వచ్చి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దీనిని ఓర్వలేక సతీష్ నాయు డు, అతడి అనుచరులే అర్ధరాత్రి సమయం లో ఈ విగ్రహానికి నిప్పు పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తరువాత దళితులపై జరుగుతున్న దాడులు, దాష్టీకాల కొనసాగింపులో భాగంగానే ఈ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని దగ్ధం చేశారు. దేశమంతా దసరా ఉత్సవాల్లో అమ్మవారికి పూజలు చేస్తుంటే, వెదురుకుప్పం మండలంలో దళితుల ఆత్మగౌరవాన్ని సమూలంగా పెకిలించి వేసే కార్యక్రమాలకు పచ్చమూకలు శ్రీకారం చుట్టాయన్నారు.. దళిత ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున దాదాపు రూ.2వేల కోట్ల విలువైన స్థలంలో సుమారు రూ.450 కోట్లు పెట్టి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ నిర్మించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని చూసి తట్టుకోలేక, ఆ విగ్రహం ఏర్పాటు చేసిన స్మృతివనంలో లైటింగ్‌ను కూడా తీసేసిన ఘనుడు. ఆ స్మృతివనంలో పనిచేస్తున్న కూలీలకు తొమ్మిది నెలలుగా జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. కూటమి సర్కార్ దారుణాలపై దళిత సంఘాలు స్పందించాలన్నారు ఇంకా ఏం కావాలి? కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పిఠాపురం నియోజవర్గంలో దళితులను గ్రామ బహిష్కరణ చేశారు. కందుకూరు నియోజకవర్గం దప్పళంపల్లి, అన్నమయ జిల్లా రాజంపేటలో దళితులను బహిష్కరించిన ఘటనలను ప్రజలు మరిచిపోలేదు. ఈ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దాష్టీకాలపై దళితసంఘాలు స్పందించాలని పిలుపునిచ్చారు.

రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో కన్యకా పరమేశ్వరి దేవి

విశాలాంధ్ర -నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. అంతరం అమ్మవారు జమ్మి దర్శనానికి ఆలయం నుండి శ్రీకృష్ణ గీతా మందిరం వరకు మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు నడుమ బాణాసంచా పేలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. జమ్మి దర్శనంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సిద్ధవటం: కమాండెంట్ కె ఆనంద రెడ్డి ఆదేశాల మేరకు 11వ పోలీస్ బెటాలియన్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా 11వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్/డి యెస్పి కె వెంకటా రెడ్డి హాజరయినారు, ముందుగా అసిస్టెంట్ కమాండెంట్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ మన భారత దేశ స్వతంత్ర సాదనలో గాంధీ చేసిన త్యాగాలు గురించి వివరించారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ, అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. అసిస్టెంట్ కమాండెంట్ కె వెంకట రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ పి రాజశేఖర్ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-నందలూరు: రాష్ట్రంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని వేడుకున్నట్లు ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకారంలో జమ్మి దర్శనానికి ఆలయం నుండి శ్రీకృష్ణ గీతా మందిరం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు మేళ తాళాలు, బాణాసంచా పేలుస్తూ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం పూలమాల శాలతో ఘనంగా సత్కరించారు. జమ్మి దర్శనంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీధర్ గౌడ్, సోమిశెట్టి ప్రభాకర్,అనుదీప్ జయసింహ, నవాబ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర-మైదుకూరు: ఎండిఓ కార్యాల యం అన్ని కార్యాలయల ప్రాంగణం ప్రధాన ఆర్చి స్తంభం శిథిలమై కూలెందుకు సిద్దంగా ఉంది.నెర్రెలు బారి ఒకవైపుకు వంగి ఉంది ఏ సమయంలో అయినా కూలే అవకాశం ఉంది.నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కనుక అధికారులు గమనించి ముందస్తు చర్యలు చేపట్టాలి అని ప్రజలు కోరుతున్నారు.

దెబ్బ తిన్న వంతెనను పరిశీలన

విశాలాంధ్ర-వీరబల్లి: మండలంలోని గడికోట గ్రామం లో ఇటీవల కురిసిన వర్షాలు కు వంతెన కొట్టుకొని పోయిన ప్రాంతానికి మాజీ హైకోర్టు న్యాయమూర్తి నాగార్జున రెడ్డి రాష్ట్ర ఎంపీపీ ల సంఘం ఉపాధ్యక్షులు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి పరిశీలించారు యడబల్లె గురు స్వామి తిరునాల జరుగు శివాలయం దగ్గర మాండవ్య నదిపై నిర్మించిన కాజ్వే బిడ్జి ఇటీవల కురిసిన వర్షాలకు కొట్టుకొని పోయి ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ఆ ప్రాంతానికి వెళ్లి సమస్య ను తెలుసుకొని మండల అధికారులతో మాట్లాడి త్వరగా పనులు మొదలుపెట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని మండల ఇంజనీర్ కు ఎస్టిమేట్ ప్రిపేర్ చేయాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమం లో గడికోట గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

బుద్ధుణ్ణి ఇనుప కంచెలో బంధించడంపై దేశ వ్యాప్త ఉద్యమం

- అక్టోబర్ 14న విజయవాడలో ధర్నా, నవంబర్ 26న చలో ఢిల్లీ - బాస్ నేత పీటీయం శివప్రసాద్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె రూరల్ మండలం అంకిశెట్టిపల్లి సమీపంలోని బుద్ధనికొండపై, బుద్ధుని విగ్రహానికి ఇనుప కంచె వేసి, మూడు నెలలుగా బంధించి అవమానించడం, పూజలను నిషేధించడం, దుష్ప్రచారం చేయడం బౌద్ధుల ఆత్మగౌరవంపై దాడి చేయడమేనని, ఈ దుర్ఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని, ఇందులో భాగంగా అక్టోబర్ 14న విజయవాడలో ధర్నా, నవంబర్ 26న చలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) జాతీయ కన్వీనర్ పీటీయం శివప్రసాద్ తెలిపారు. అశోక విజయదశమి - అంబేడ్కర్ ధమ్మ దీక్షా దినం సందర్భంగా, బుద్ధునికొండపై పూజలకు ఎవరూ వెళ్ళకూడదంటూ, మదనపల్లె తహసీల్దార్ 163 బిఎన్ఎస్ఎస్ ఉత్తర్వులు జారీచేయడంతో, గురువారం బుద్ధునికొండలో పూజలు పూర్తిగా ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో శివప్రసాద్ శుక్రవారం స్థానిక బాస్ నేతలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుద్ధుని కొండపై ధ్యాన బుద్ధుడి విగ్రహం తల విరగ్గొట్టి, తల - మొండెం వేరు చేసిన దుర్ఘటనపై తాలూకా సీఐ కళా వెంకటరమణకు ఫిర్యాదు చేస్తే కుల వివక్షతో మా ఫిర్యాదును పరిగణలోకి తీసుకోలేదన్నారు. సీఐ వైఖరిపై నిరసన వ్యక్తం చేస్తే, ఆ సీఐ, తహసీల్దార్ కలిసి జిల్లా ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి, సున్నితమైన సమస్యను వివాదాస్పదం, జఠిలం చేసి, బౌద్ధ విశ్వాసులైన దళితులను మూడు నెలలుగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడైనా దేవాలయాలు, చర్చిలు, మసీదులు, దర్గాలు వంటివి ప్రభుత్వ భూముల్లోనే ఉంటాయని, అలాగే మదనపల్లెలో కూడా వందకు పైగా దేవాలయాలు, చర్చిలు, మసీదులు, దర్గాలు ప్రభుత్వ భూముల్లోనే ఉన్నాయని, వాటికి లేని అభ్యంతరం కేవలం బుద్ధవిహారపైనే ఎందుకని ప్రశ్నించారు. మదనపల్లె నుండి 100 కిలోమీటర్ల దూరం వరకూ బౌద్ధులకు ఉన్న ఒకే ఒక్క ఆరాధనా స్థలం బుద్ధునికొండ మాత్రమేనని, ఇది కూడా లేకుండా చేసేందుకు కుల ఉన్మాదులతో కలిసి, సీఐ, తహసీల్దార్లు కుట్ర పన్నుతున్నారన్నారు. దేశవ్యాప్త ఆందోళనలకు బాస్ శ్రేణులు సిద్ధం కావాలని, బౌద్ధ సంఘాలను, అంబేడ్కర్ సంఘాలను, దళిత, వామపక్ష, ప్రగతిశీల, ప్రజాసంఘాలను, అంబేడ్కర్ వాద రాజకీయ పార్టీల మద్దతుతో ఢిల్లీ లో ధర్నా చేపడుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశం బాస్ నేతలు నిరుగట్టు రమణ, రెడ్డిప్రసాద్, రవి, తలారి కృష్ణ, మీసాల గంగులు, దేగాని రమణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-మదనపల్లె: పట్టణంలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఈఈ గంగాధరం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా పట్టణంలోని గాంధీ రోడ్డు, నెహ్రూబజారు, ఈశ్వరమ్మ కాలనీ, ఎన్జీఓల్డే జెట్, నిమ్మనపల్లి రోడ్డు, కమ్మగడ్డ వీధి, రోజా ఫ్లాట్స్, బర్మా రోడ్డు, శేష్ మహల్ ఏరియా, చిత్తూరు బస్టాండ్, పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మైనర్ల డ్రైవింగ్‌పై ఉక్కుపాదం

- 110 వాహనాలు స్వాధీనం - తల్లిదండ్రులకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర-మదనపల్లె: రోడ్డు భద్రతను, ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో అన్నమయ్య జిల్లా పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు మదనపల్లె సబ్ డివిజన్‌లో మైనర్ల డ్రైవింగ్‌పై గత మూడు రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మదనపల్లె డీఎస్పీ మహేంద్ర పర్యవేక్షణలో 110 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 18 ఏళ్ల లోపు మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం, రాష్ డ్రైవింగ్, స్టంట్స్ చేయడం వంటి సంఘటనలు పెరిగడంతో పాటు వాహనాలలో సైలెన్సర్ ఆల్టరేషన్లు, బాడీ మాడిఫికేషన్లు వంటి అక్రమ మార్పులు చేసి, రోడ్లపై ప్రమాదకరంగా ప్రవర్తిస్తుండడంతో రోడ్డు ప్రమాదాలకు దారితీస్తోంది. ఈ నిర్లక్ష్యం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగి, అమూల్యమైన ప్రాణ నష్టం జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ఈ కఠిన చర్యలు తీసుకున్నారు. శుక్రవారం స్వాధీనం చేసుకున్న వాహనాలకు సంబంధించిన మైనర్లను, వారి తల్లిదండ్రులను డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి, డీఎస్పీ ఎస్.మహేంద్ర ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్ నిర్వహించారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ, మహ్మద్ రఫీ, ఎస్ఐలు అన్సర్ భాష, రహీముల్లా, దిలీప్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యా యత్నాన్ని నియంత్రించిన పోలీసులు

విశాలాంధ్ర-మదనపల్లె: కుటుంబ సమస్యలతో ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.... కలకడ మండలం, మొరమ్మీద పల్లెకు చెందిన రెడ్డిశేఖర్ నాయుడు గత కొన్నేళ్ల క్రితం కుటుంబంతో సహా మదనపల్లెకు వలస వచ్చాడు. అద్దె ఇంట్లో ఉంటూ, ఓ హోటల్ లో పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. కుటుంబంలో నెలకొన్న సమస్యలతో విసిగిపోయి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం స్థానిక కదిరి రోడ్డులోని బ్రహ్మంగారి మఠం వద్ద ఉన్న ఓ సెల్ టవర్‌ని ఎక్కి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. సమాచారం అందుకున్న రెండో పట్టణ పోలీసులు అక్కడికి చేరుకొని బాధితున్ని ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. కౌన్సిలింగ్ ఇచ్చి స్టేషన్ కు తీసుకెళ్లారు. అనంతరం కుటుంబ సభ్యులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపించారు.

వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర -నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని శరన్నవరాత్రుల సందర్భంగా గురువారం రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. వారిని ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆ వాసవి మాత ఆశీస్సులతో ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, వైస్ ఎంపీపీ అనుదీప్ జయసింహ, మహిళా మండలి అధ్యక్షురాలు పల్లె మాధవి, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, గుండు మల్లికార్జున రెడ్డి, బూసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కశిరెడ్డి గంగిరెడ్డి, కశిరెడ్డి నరసింహ రెడ్డి, ఆనాల మధు యాదవ్, పాటూరు చంద్ర, మా భాష, గోల్డ్ మస్తాన్, నవాబ్ భాష, మధు రాజు, పసతల గంగయ్య, విజేయుడు, పుత్త శంకర, స్వామియేలుమల్లై, ఎముక దుంగయ్య, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు మాకం వెంకటకుమార్, మేడా వెంకట కుమార్, తిరుపతి గెలివి మల్లికార్జున శెట్టి, మేడ సత్యం, ఎంబలూరు ప్రదీప్ కుమార్, గెలివి శంకర, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

రైతాంగాన్ని కాపాడడంలో విఫలమైన ప్రభుత్వం

విశాలాంధ్ర -లింగాల: చీని రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి విమర్శించారు.శుక్రవారం లింగాల మండలం చిన్నకుడాల గ్రామంలో చీని రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికంగా చీని పంట సాగు చేస్తున్నప్పటికీ పెట్టుబడి తిరిగి వచ్చే పరిస్థితి రైతుకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి "రైతే రాజు" అన్న నినాదంతో రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులను పట్టించుకోవడం లేదని, అమరావతిలో రైతుల నుంచి భూములు లాక్కొని ప్లాట్లు వేసి అమ్ముకున్నారని ఆరోపించారు. చీని కాయలకు ధర లేక రైతులు నష్టపోతున్నారని, పెట్టుబడులు కూడా రావడంలేదని తెలిపారు. దేశంలో రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉండటం సిగ్గుచేటని ధ్రువ కుమార్ రెడ్డి విమర్శించారు.ప్రస్తుత పాలకులు ఓట్ల చోరీతో గెలిచారని, అందువల్ల ప్రజల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చీని, అరటితో పాటు ఇతర పంటలను సక్రమంగా కొనుగోలు చేసి రైతులకు భరోసా కల్పించాలన్నారు.అలాగే స్థానిక ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని, అసెంబ్లీ, పార్లమెంటుల లో రైతుల కోసం ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం విడ్డూరమని విమర్శించారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, ఏ సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని రైతులకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివ శంకర్ రెడ్డి, పులివెందుల మండలాధ్యక్షుడు శివ కళ్యాణ్ రెడ్డి, నగర అధ్యక్షుడు భోగాన ఖాదర్ వల్లి, జిల్లా కార్యదర్శి రమేష్, వినయ్, ఆదిల్ పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం ఇద్దరికీ గాయాలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు శివారు ప్రాంతంలో శుక్రవారం భారీ పెను ప్రమాదం తప్పింది వివరాల్లోకి వెళితే కర్నూలు నుండి విజయేంద్ర వర్మ, అరుణ దంపతులు తమ కారులో కర్నూలు నుండి చిత్తూరుకు వెలుతుండగా చిత్తూరు నుండి ఎర్రగుంట్లకు వెళుతున్న లారీని పీలేరు శివారు ప్రాంతమైన కోళ్ల ఫారం సమీపంలో గల కారు లారీని ఢీకొనడంతో ఆ వెనుకే ఉన్న లారీని ఢీకొని తర్వాత ముందున్న ఆటోను కూడా కారు ఢీ కొంది.దీంతో దంపతులు ఇద్దరికీ స్వల్ప గాయాలు మాత్రమే అయినాయి. స్థానికులు పీలేరు పోలీసులకు సమాచారం అం దించి చికిత్స కోసం దంపతులు ఇద్దరికీ పీలేరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నిరంతరం శ్రమించడం ద్వారా పాఠశాలలను బలోపేతం చేద్దాం



విశాలాంధ్ర-రాయచోటి: నిరంతరం శ్రమించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేద్దామని పాఠశాల విద్య కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కె.శ్యామ్యూల్ పిలుపునిచ్చారు. 2025 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుండి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాయచోటి పట్టణంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు నిరంతరం శ్రమించి ఆయా తరగతులకు సంబంధించిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి విద్యార్థుల తల్లిదండ్రులతో భాగస్వాములై ఆయా పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం, రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి భానుమూర్తి రాజు, అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం చేసిన ఓతూరు రసూల్

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని పాత మార్కెట్ నందు ఆంజనేయస్వామి గుడి వద్ద శుక్రవారం వైఎస్ఆర్సిపి నూర్ భాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఓ రసూల్ మనవరాలు ఓతూరు హైరా పుట్టినరోజు పురస్కరించుకొని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తన మనవరాలు సైరా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించానని దానాల్లో కల్లా అన్నదానం గొప్పదని ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉంటానని అన్నారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు ఆల్ గంగాధర్ రెడ్డి, పట్టణఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, మాజీ వైస్ చైర్మన్ సర్వత్యం రెడ్డి, గ్రూప్ టెంపుల్స్ చైర్మన్ సుధీకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్డి లు హాజరై పేద ప్రజలకు అన్నదానాన్ని వారి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, వీరారెడ్డి, దాసరి ఈశ్వరయ్య, సోపాల వీర పాల్గొన్నారు.

ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు

విశాలాంధ్ర- పులివెందుల: దసరా నవరాత్రి ఉత్సవాల లో భాగంగా పులివెందులలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో గురువారం శర్వరీ రాత్రి దసరా వేడుకలు అంగ రంగ వైభోవ పేతంగా అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఏకో జామునే భక్తులు వెంకటేశ్వర స్వామి దేవాలయానికి భారీగా చేరుకున్నారు. అనంతరం భక్తులు శ్రీదేవి భూదేవి సమేతశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజ లు నిర్వహించి కాయ కర్పూరాలు, నైవేద్యాలు ఇచ్చి స్వామివారికి సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం స్వామి వారు పులివెందుల పురవీధులలో రథోత్సవం పైకలయతిరిగారు . స్వామివారు ఊరో గింపులో మహిళల కోలాట.ప్రదర్శనం అక్కట్టు కుంది. అంతకుముందు గురువారం ఏకో జామునే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం: వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాష వ్యక్తిగత కార్యదర్శి ఖాజా అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ నాయకులు పి. జయ చంద్ర రెడ్డి, ఇలియాస్ బిహెచ్, కార్పొరేటర్లు హెప్సిబాచారు. శుక్రవారం కడప నగరంలోని మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాష కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఖాజాను నాటకీయంగా హైదరాబాదులో అరెస్టు చేసిన తర్వాత అతన్ని ఎక్కడ ఉంచారో తెలియకుండా వ్యవహరించిన పోలీసుల తీరు దారుణమన్నారు. తీవ్రవాదులు, నక్సలైట్లు, దోపిడీ దొంగల్లాగా ముసుగువేసి ఖాజాను మీడియా ఎదుట ప్రవేశపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. చట్టాలను ఏమాత్రం పట్టించుకోకుండా కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి,టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డిచెప్పినట్లు చేయడంపోలీసులకు సరికాదన్నారు. తమకు న్యాయస్థానాల పట్ల నమ్మకముందని, ఖాజా అరెస్టుపై ఇప్పటికే కోర్టు మెట్లెక్కాయలు వేసిందన్నారు. టీడీపీలోని సీనియర్ నేతలు చేసిన వ్యాఖ్యలను ఫార్వర్డ్ చేసినందుకు ఇలా దారుణంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. మీ సీనియర్ నేతలను మాట్లాడటం కంట్రోల్ చేయాలే తప్ప వైసీపీ మద్దతు దారుల పట్ల ఇలా వ్యవహరించడం తగదన్నారు. ప్రజలు అన్ని అంశాలను గమనిస్తున్నారని తెలుసుకోవాలన్నారు. కడప నగరాభివృద్ధిపై దృష్టి సారించకుండా కేవలం కక్షసాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. ఇలాంటి చర్యలను చూస్తూ ఊరుకోబోమని, చట్టం ముందు మిమ్మల్ని దోషులను నిలబెడతామని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ ప్రతినిధులు షఫీ, గౌస్ భాషా (చాక్లెట్), వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

- సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జెఎల్ఎం గ్రేడ్-2 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై ఈనెల 5వ తేదీన రహమతుల్లా ముస్లిం కమ్యూనిటీ హాల్, కృష్ణ సర్కిల్, కడపలో నిర్వహిస్తున్న రాష్ట్ర విస్తృతస్థాయి కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. మల్లికార్జున్ రెడ్డి, కడప జిల్లా కార్యదర్శి కె. కృపాకర్ ఉపాధ్యక్షులు మల్లికార్జునలు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూనియర్ లైన్మెన్ గ్రేడ్2లుగా ఉద్యోగాలు పొంది ఈనెల అక్టోబర్ 2 నాటికి ఆరు సంవత్సరాల కాలం పూర్తి అయిందన్నారు. ఈ ఆరు సంవత్సరాల కాలంలో 150 మందికి పైబడి విద్యుత్ యమపాశాలకు బలైపోయారని, మరో 300 మంది పైబడి విద్యుత్ ప్రమాదాలతో అంగవైకల్యం చెందారని వారన్నారు. ఇంతటి ఘోరమైన సంఘటనలు జరుగుతున్నప్పటికీ విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం ఎనర్జీ అసిస్టెంట్ ల పట్ల ఏమాత్రం జాలీ, దయ చూపించకపోగా నూతన సర్వీస్ రూల్స్ పేరుతో మరిన్ని సమస్యలను సృష్టించి అందరికీ వెలుగులు నిచ్చే ఎనర్జీ అసిస్టెంట్ ఉద్యోగుల జీవితాలను చీకటిమయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మా సంఘం అసోసియేషన్ ద్వారా గతంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తే విద్యుత్ యాజమాన్యం చర్చల ద్వారా పిలిపించి అతి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని కమిటీ కూడా వేసిందని ఆ కమిటీ రిపోర్టు కాల పరిమితి ముగిసి కూడా మూడు నెలలు గడుస్తున్నప్పటికీ బయట పెట్టకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా విద్యుత్ యాజమాన్యం మా యొక్క సమస్యలను పరిష్కరించి తగు న్యాయం చేయాలని లేని పక్షంలో ఈ సమావేశంలోనే దృఢమైన నిర్ణయాన్ని తీసుకొని ముందుకు సాగాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ సమావేశం జయప్రదం కోసం ప్రతి జేఎల్ఎం గ్రేడ్ 2 మిత్రులు సకాలంలో హాజరై జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని వారు పిలుపునిచ్చారు.

జమ్మలమడుగులో ట్రాక్టర్ల ర్యాలీ..

విశాలాంధ్ర–ఎర్రగుంట్ల: సూపర్ జిఎస్‌టి.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగులో ట్రాక్టర్ల ర్యాలీ జరిగింది. తొలుత స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ర్యాలీనిజెండా ఊపి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సి.ఆదినారాయణ రెడ్డి, నియోజకవర్గం తెదేపా బాధ్యులు సి. భూపేష్ రెడ్డి ప్రారంభించారు. టాక్టర్ల ర్యాలీ తాడిపత్రి రోడ్డు మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు సాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే ఆది, ఇంచార్జ్ భూపేష్ జి ఎస్ టి..2 ద్వారా చేకూరు ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ సాయి శ్రీ, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ కమిటీల చైర్మన్లు నాగేశ్వర్ రెడ్డి, నాగరాజు ఇతర అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బద్వేలు మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా కుప్పయ్య యాదవ్

విశాలాంధ్ర–అట్లూరు: బద్వేలు మార్కెట్ యార్డు డైరెక్టర్ గా పోలుబోయిన కుప్పయ్య యాదవ్ నియమితులైనారు.వారి సేవలను గుర్తించి అధికార తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేలు ప్రాంత తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రితేష్ రెడ్డి నామినేటెడ్ పదవిని ఇచ్చి గౌరవించారు. ఈ సందర్భంలో డైరెక్టర్ గా నియమితులైన పోలుబోయిన కుప్పయ్య యాదవ్ మాట్లాడుతూ నాకు అప్పగించిన పనులను సక్రమంగా నిర్వహిస్తానని, పార్టీకి విధేయంగా నడుచుకుంటానని చెప్పారు. ఈ పదవి నాకు మరింత బరువు బాధ్యతలను రెట్టింపు చేసిందని చెప్పారు.మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు, రితేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కుప్పయ్య యాదవ్ ను మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ గా నియమితులైనందుకు అట్లూరు మండలం ప్రజలు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

లిఖితపూర్వక సలహాలివ్వండి..



విశాలాంధ్ర–ఎర్రగుంట్ల: స్థానిక పురపాలిక వార్డుల పెంపు అంశంలో పాలక మండలి సభ్యులు ఈనెల ఆరవ తేదీలోపు లిఖిత పూర్వకంగా సలహాలు, సూచనలు ఇవ్వవచ్చునని మున్సిపల్ కమిషనర్ శేష పని పేర్కొన్నారు. శుక్రవారం చైర్మన్ మూలె హర్షవర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో వార్డుల పెంపుకు సంబంధించి పట్టణ ప్రణాళిక విభాగం రూపొందించిన మ్యాపును ప్రదర్శించారు. ఈ సందర్భంగా టిపిఓ రమణారెడ్డి ఆయా వార్డుల హద్దులను మ్యాపులో చూపుతూ వివరించారు. పాలక మండలి సభ్యులకు ఈ అంశంపై అవగాహన కలిగేలా వివరించడం గమనార్హం. కమిషనర్ శేష పని మాట్లాడుతూ ఎవరైనా తమ సలహాలు, సూచనలను సమర్పిస్తే ఈనెల 8వ తేదీన జిల్లా కలెక్టర్ కు నివేదిస్తామని భవిష్యత్ ఎన్నికల దృష్ట్యా అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో మేనేజర్ పుల్లయ్య, వైస్ చైర్ పర్సన్ లు జై బున్నిసా, వర్ర చంద్రకళ తో పాటు పలువురు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఓట్ చోరీని అరికడదాం-రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందాం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలో గల అమృతనగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాష ఆధ్వర్యంలో "ఓట్ చోర్–గద్దె చోడ్" కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బీజేపి చేస్తున్న ఓట్ చోరిని ప్రజలకు వివరించి ఈ చోరీని ఆపడానికి ప్రజలతో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాష మాట్లాడుతూ వరుస ఎన్నికలలో బీజేపి ఓటు చోరీ వల్ల వరుస విజయాలు వచ్చాయని, ప్రజాస్వామ్యాన్ని తూట్లు పొడిచిన ప్రజలకు స్పష్టంగా వివరిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంల ద్వారా ప్రజలను మోసం చేస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా పొందిన ఓటు హక్కును బీజేపి కాలరాస్తుందని, దేశంలో కాంగ్రెస్ పార్టీ వల్లే ప్రజాస్వామ్యం బతుకుతుందని పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. భవిష్యత్తులో దేశంలో మరియు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేశాలతో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

గాంధీ జయంతి రోజున మద్యం విక్రయాలు

- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: గాంధీ జయంతి రోజున అధిక ధరలకు మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 2వ తేది గాంధీ జయంతి సంధర్భంగా అధికారులు ముందస్థు చర్యలు తీసుకున్నప్పటికి ప్రొద్దుటూరు పట్టణంలోని పలు బ్రాందీ షాపులు, బార్లలో అధిక ధరలకు మద్యం విక్రయాలు జరిపి మద్యం ప్రియులను దోపిడీకి గురి చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు, బార్లు ఉదయం 9గంటల నుండి రాత్రి 10గంటల వరకు తెరవాల్సి ఉండగా ప్రతి రోజు ఉదయం 5గంటలకే బార్లు మరియు బ్రాందీ షాపులు తెరిచి మద్యం విక్రయాలు జరుపుతున్న ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారంటే ఆంతర్యం ఏమిటో తెలపాలన్నారు. ప్రతి బ్రాందీ షాపులోనూ, బార్లలోనూ మద్యం విక్రయాల పట్టికను ఏర్పాటుచేసి ప్రభుత్వం ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు జరపాల్సి ఉండగా అధిక రేట్లకు మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ ధరల కంటే 10నుంచి 20రూపాయలు వసూలు చేస్తున్నారని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. కొంతమంది ఎమ్మార్పీ రేట్ల కంటే అధిక ధరలకు ఎందుకు విక్రయం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నప్పటికి అటూ బ్రాందీ షాపు యజమానులు, బార్ల యజమానులు ఎక్సైజ్ అధికారులతో పాటు పోలీసులకు కూడ మామూళ్లు ఇవ్వాల్సి ఉందని అందుకే ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు అమ్ముతున్నట్లు షాప్‌లో పనిచేస్తున్న సిబ్బంది సైతం చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికి ప్రభుత్వ నియమ నిబంధనలకు తూట్లు పొడిచి అధిక ధఅలకు మద్యం విక్రయాలు జరపడమే కాకుండా గాంధీ జయంతి రోజున సైతం అధిక రేట్లకు మద్యం విక్రయాలు జరిపినా బ్రాందీ షాపు యజమానులు, బార్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు కోరుతున్నారు.

నేడు అన్నదానం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ థియోటర్ వద్ద శనివారం సంధర్భంగా నేడు మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహా పుణ్యకారంలో తన మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని కోరారు.

పదవీ విరమణ పొందిన ఆర్మీ జవాన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర–గాలివీడు: పూజారివాండ్లపల్లెకు చెందిన ఆర్మీ జవాన్ కానాల భయ్యారెడ్డిని గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఇటీవల ఆయన పదవీ విరమణ పొందిన సందర్భంగా దుశ్శాలువా, పూలమాలలతో గ్రామ ప్రజలు సన్మానం చేశారు.భయ్యారెడ్డి 2010లో భారత సైన్యంలో చేరి లక్నోలో శిక్షణ పొందారు. అనంతరం పంజాబ్, కోల్కతా, జమ్మూ వంటి ప్రాంతాల్లో విధులు నిర్వహించి దేశ రక్షణలో కీలక పాత్ర పోషించారు. ఆయన క్రమశిక్షణతో, నిబద్ధతతో చేసిన సేవలను గ్రామస్థులు, సహచరులు కొనియాడారు. గ్రామస్థులు మాట్లాడుతూ దేశ రక్షణ దళాల్లో సేవ చేయడం ఒక అరుదైన అవకాశం అని, ఆ అవకాశాన్ని భయ్యారెడ్డి గౌరవప్రదంగా నిర్వర్తించారని తెలిపారు.ఆయన దేశానికి అందించిన సేవలు తమ గ్రామానికి గర్వకారణమని అన్నారు.

వరి పొలాలలో శాస్త్రవేత్తలు, అధికారుల పర్యటన

విశాలాంధ్ర–సుండుపల్లె: మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో వరి పొలాలను శాస్త్రవేత్తల బృందంతో మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించారు.వరి పంటలో ముఖ్యంగా అగ్గి తెగులు, సుడిదోమ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించడం జరిగినది. దీని యొక్క ఉధృతిని తగ్గించుట కొరకు శాస్త్రవేత్తలు బృందం ముఖ్యంగా కాలిబాటలు వరి పొలాలలో తీయాలని రైతులకు సూచించారు. శాస్త్రవేత్తల సూచించిన మేరకే పురుగుమందులను వాడాలని సూచించారు.ముఖ్యంగా అగ్గితెగుల నివారణకు కాసుగా మైసిన్ 3%ఎస్ఎల్ 600ఎంఎల్/ఎకరా పిచికారి చేసుకోవాలని తెలియపరిచాము. అదేవిధంగా సుడిదోమ అధిక ఉధృతి గమనించడం జరిగింది. నివారణ కోసము " ట్రైఫ్లోమిజోఫైరామ్ 94 మీ. లీ/ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి దుబ్బు మొదల్లో బాగా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఇటువంటి పరిస్థితులలో రైతులు యూరియా వాడకూడదు.ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి పి. రామకృష్ణ రాజు,కెవికె కలికిరి శాస్త్రవేత్త డాక్టర్ వై.పీరు సాహెబ్,మండల వ్యవసాయ అధికారి ఎస్. మహబూబ్ బాషా,ఆర్ఎస్కే సిబ్బంది మహర్షి, ఏ.పీ సీ. ఎన్ .ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర–గాలివీడు: రైతుల్లో జీఎస్టీ తగ్గింపులపై అవగాహన కల్పించేందుకు గాలివీడు మండలంలో శుక్రవారం "సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసీల్థార్ భాగ్యలత, మండల వ్యవసాయ అధికారిణి గౌతమీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక రెవెన్యూ కార్యాలయం నుండి ట్రాక్టర్ ర్యాలీ చేపట్టి, కరపత్రాల ద్వారా రైతులకు వివరాలు అందించారు. ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ప్రభుత్వము ట్రాక్టర్లు, విడిభాగాలు,పంట రక్షణ మరియు పోషణకు సంబంధించిన ఉపకరణాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని గణనీయంగా తగ్గించిందని తెలిపారు. దీంతో సాగు ఖర్చులు రైతులకు తగ్గే అవకాశముందని వివరించారు.డీజిల్ ఇంజిన్లు, ట్రాక్టర్ విడిభాగాలు,టైర్లు వంటి ఉపకరణాలకు జీఎస్టీ 18% నుండి 5%కి తగ్గింపు చేయబడిందని చెప్పారు. అలాగే స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, హ్యాండ్ స్ప్రేయర్లపై జీఎస్టీ 12% నుండి 5%కి, సూక్ష్మ పోషక పదార్థాలపై 18% నుండి 5%కి తగ్గించారని తెలిపారు. రైతులు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

రక్తదాన శిబిరం విజయవంతం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజుపాళెం మండలంలోని కొర్రపాడు గ్రామంలో దస్తగిరి స్వామి(గ్యార్మీ) పండుగ మరియు దసరా పండుగ సంధర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయింది. ఈ రక్తదాన శిబిరంలో 15మంది రక్తదాతలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు ఫౌండర్ మహమ్మద్ ఉమర్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా ఆర్నాల్డ్ జిమ్ న్యామతుల్లా పాల్గొని మొదటి సారి రక్తదానం చేసి పాఠశాల హిందీ ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ పీరా మరియు ఫ్రెండ్స్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ టీం మెంబర్ అయిన సుబ్బరాయుడు, బాబా ఫక్రుద్దీన్(దత్తు)లను ప్రధానోపాధ్యాయులు సురేష్ చేతుల మీదుగా ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాతలు స్వచ్ఛందంగా బ్లడ్ బ్యాంక్‌లో కానీ, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే బ్లడ్ క్యాంప్‌లో గాని స్వచ్ఛందంగా రక్తదానం చేయవచ్చున్నారు. రక్తదానం చేయండి–ప్రాణదాతలు కండి అని తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకు ఫౌండర్ ఉమర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గంగమ్మ ఊరేగింపు

విశాలాంధ్ర–పీలేరు: గంగ జాతరను పురస్కరించుకుని పీలేరు పట్టణం బండ వంకలు గత వారం రోజులుగా నడి వీధి గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించిన అనంతరం అమ్మవారిని పుష్ప పల్లకి పై పీలేరు పట్టణ పురవీధులలో భాజా భజంత్రీలు కోలాటాలు నడుమ అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముందుగా మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి, పురం రెడ్డమ్మ దంపతులు కుటుంబ సభ్యులతో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు వెంట ఆర్ఎస్ మహేష్, బాలు రెడ్డి సూర్య హరి రెడ్డి హరీష్ పాపిరెడ్డి రెడ్డి వర్ధన్ జ్యోతిష్ కిరణ్ రమణ ధార్మిక వసంత అంజి విజిట్ యుగంధర్ త్రివిక్రమ్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదల పాలిట సంజీవని

విశాలాంధ్ర– పీలేరు: పలు రకాల ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ దరఖాస్తు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ సంజీవని లాంటిదని పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పలు రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు 25 మంది లబ్ధిదారులకు 27లక్షల 56వేల 221రూపాయల మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యల సమయంలో పేదవాడికి తక్షణ సహాయం ముఖ్య మంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరమని అన్నారు. నియోజకవర్గంలోని పేద ప్రజలను ఆదుకోవడం, సంక్షేమ పథకాలు అందించడం, వారి సమస్యలు పరిష్కరించడం తమ లక్ష్యమని, బాధితులకు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

పీలేరు ఎమ్మెల్యే కిషోర్ ఆధ్వర్యంలో వాహనమిత్ర పథకం

విశాలాంధ్ర–పీలేరు: పీలేరు ఎమ్మెల్యే కిషోర్ ఆధ్వర్యంలో వాహనమిత్ర పథకం తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వాహనమిత్ర పథకం ద్వారా నగదు పంపిణి కార్యక్రమంలో పాల్గొంటారు. పీలేరు నియోజకవర్గంలోని రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గసభ్యులు, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, ఎఎంసీ చైర్మన్ మరియు డైరెక్టర్లు, సింగలవిండో చేర్మెన్లు, డైరెక్టర్లు, క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జిలు, నల్లారి అభిమానులు, తెలుగుదేశంపార్టీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పీలేరు మార్కెట్ యార్డు చైర్మన్ పురం రామూర్తి అన్నారు.

రోడ్డు ప్రమాదంలో
గ్రామ కార్యదర్శి మృతి



విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: రోడ్డు ప్రమాదంలో బూర్లపల్లె గ్రామ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందారు. సత్యసాయి జిల్లా పెనుగొండ మండలం సోమందేపల్లి చెందిన కృష్ణ ప్రసాద్ మండలంలోని బోర్లపల్లి కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఇటీవలే ఈ ఓ పి ఆర్ డి గా ప్రమోషన్ వచ్చింది. గత నెల 27వ తేదీన విధులు ముగించుకుని సొంత గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా నల్లకొండ్రాయినిపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు జనరల్ హాస్పిటల్ కి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఇతని మృతిపై ఎంపీడీవో అబ్దుల్ కలామ్ ఆజాద్, శ్రీధర్, ఆర్డబ్ల్యూఎస్ మెకానిక్ చంద్ర, తోటి కార్యదర్శులు సంతాపం వ్యక్తం చేశారు.

పేద కుటుంబానికి వైద్య ఖర్చుల కోసం
ఎల్ఓసి పత్రం అందజేత

విశాలాంధ్ర-గాలివీడు: అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గోరాన్ చెరువు గ్రామానికి చెందిన గోళ్ల రెడ్డి ప్రకాష్ నాయుడుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.3,00,000 ఎల్ఓసి పత్రం మంజూరైంది. ఈ సహాయాన్ని పొందడానికి బాధితుడి కుటుంబం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆశ్రయించారు. వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న మంత్రి తన సిఫారసుతో ఆర్థిక సహాయం మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టారు. మంజూరైన ఎల్ఓసి పత్రాన్ని మంత్రి కార్యాలయంలో ఆయన సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఎల్ఓసి పత్రం అందుకున్న కుటుంబ సభ్యులు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి, లక్ష్మి ప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు దాసరి మధుసూదన్ రెడ్డి, బసిరెడ్డి నర్సారెడ్డి, ఆవుల కుంట శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు.

మిట్స్‌లో గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్) నందు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఇరవైఒక్కటవ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకుల్లో ముందు వరసలో నిలిచే మహానుభావుడు మన గాంధీజీ అని అన్నారు. గాంధీ జయంతి నేపథ్యంలో.. మన జాతిపిత ఆచరించిన సిద్ధాంతాల గురించి మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. కార్యక్రమం లో యెన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ పి.రాజేష్ , యెన్ ఎస్ ఎస్ వాలెంటీర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

దళితవాడకు దారి ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఎందుకు: సిపిఐ

విశాలాంధ్ర-గాలివీడు: అరవీడు గ్రామ పరిధిలోని అలకాన్ చెరువు హరిజనవాడకు శాశ్వత రహదారి సౌకర్యం కల్పించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం దళితవాడ ప్రజలతో కలిసి మట్టి రోడ్డుపై కూర్చొని ఆయన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీ దళితుల బ్రతుకులు మాత్రం మారడం లేదన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా అలకాన్ చెరువు హరిజనవాడకు రహదారి ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో నాయకులు రహదారి నిర్మిస్తామని హామీలు ఇస్తూ ఓట్లు వేయించుకుని, తరువాత పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అత్యవసర వైద్య సేవలు అందక, సరైన రవాణా మార్గం లేక అనేకమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నప్పటికీ, పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. నేటికీ పేదరికం, అంటరానితనం, అవమానాలతో పాటు కనీస సౌకర్యాలు కూడా అందక దళితవాడలు మరుగున పడ్డాయన్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత రహదారి నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి షఙిల్ అహ్మద్, బాబా ఫక్రుద్దీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై తహసిల్దార్‌కు గ్రామస్తులు ఫిర్యాదు

ఇంటి నిర్మాణం కోసం అంటూ ఇసుక అనుమతులు - రాత్రిపూట కర్ణాటక తరలిస్తున్న అక్రమార్కులు

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: ఇసుక అక్రమ రవాణా పై తహసిల్దార్ శ్రీ రామ్ నాయక్ ఫిర్యాదు చేసిన టి సదుం పంచాయతీ అనంతపురం గ్రామస్తులు. గ్రామానికి చెందిన సుబ్బిరెడ్డి, శ్రీనాథ్, ఫక్రుద్దీన్ తాసిల్దార్ కి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలలో ఉన్నాయి. గ్రామానికి చెందిన అక్రమ దారులు ఇంటి నిర్మాణం పేరుతో ప్రతిరోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్ లోడులు ఇంటి నిర్మాణం వద్ద డంపింగ్ చేస్తున్నారు. ఇసుకను నిర్మాణానికి కాకుండా రాత్రి వేళల్లో వాహనాల ద్వారా కర్ణాటక రాష్ట్రానికి అక్రమ రవాణా చేస్తున్నారు. సదరు ఇంటి నిర్మాణం వద్ద పదుల సంఖ్యలో డంపింగ్ చేసి ఉన్నారని. ఇసుకను సీజ్ చేసి అక్రమ రవాణాను అడ్డుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఘనంగాశ్రీ వాసవి కన్యక పరమేశ్వరి శరన్నవరాత్రి ఉత్సవాలు

పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సుధా -జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయంలో పరిధిలో ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో శరన్న నవరాత్రుల మహోత్సవాల అంగరంగ వైభవంగా నిర్ణయించడంతో ఆలయం కమిటీ ఆహ్వానం మేరకు మైదుకూరు మాజీ శాసనసభ్యులు, శెట్టిపల్లి రఘురామిరెడ్డి బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్ సుధా కడప జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి అమ్మవారి శాలలో వాసవి కన్యక పరమేశ్వరుని దర్శించుకున్నారు. వారికి అమ్మవారి శాల అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు కమిటీ సభ్యులతో కలిసి వారిని పూర్ణ కలశోతో ఆహ్వానించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు అనంతరం తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ సాకార పరపతి సంఘం చైర్మన్, నేలటూరి సుబ్బారెడ్డి, సర్పంచులు పెద్దిరెడ్డి చిన్నఓబుల రెడ్డి లక్ష్మీదేవి రామసుబ్బారెడ్డి అనంతరెడ్డి ఎంపీటీసీ సభ్యులు, శీలం రాముగురివి రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యత్తపు సుబ్బారెడ్డి, భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, మద్ది రెడ్డి పల్లె సుబ్బారెడ్డి రమణారెడ్డి, బసిరెడ్డి దుగ్గిరెడ్డి, గోడ్ల వీడు నాగేశ్వర్ రెడ్డి, వెంకట సుధా సప్తై అధినేత భాస్కర్ రెడ్డి పుల్లలచెరువు రమేష్ రెడ్డి ఆలీవర్ పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం :కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం, మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి పర్యవేక్షణలో ఆది వారం ఉభయ దాతలైనా బద్వేల్ పట్టణానికి చెందిన వాస్తవ్యులు చిన్న ఓబయ్య వారి ధర్మపత్ని దేవి, మరియు భక్తుల మధ్య, రథోత్స వంను నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకే మేనేజర్ ఈశ్వ రయ్య ఆచారి అమ్మవారి రథోత్సమును నిర్వహిస్తూన్నమని ఈ అవకాశాన్ని భక్తులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని వారన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు ప్రసాద్ , పూజారి మిథున్‌అలయం, సిబ్బంది నాగలింగా చారి, శ్రీనివాసులు, చిన్న సుబ్బారాయుడు, అమ్మవారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తవైభవంగా అమ్మవారి
గ్రామోత్సవం

విశాలాంధ్ర-సిద్దవటం: దేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా అమ్మవారిని అత్యంత వైబోవహితంగా గ్రామోత్సవం నిర్వహించారు సిద్ధవటం మండలంలోని పి కొత్తపల్లి గ్రామంలోని గంగమ్మ దేవాలయం వద్ద దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా గురువారం అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. పండుగ సందర్భంగా అమ్మవారి ఐదు కేజీల లడ్డు మల్లికార్జున అనే వ్యక్తి వేలంపాట లో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను
యదావిధిగా కొనసాగించాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ :జిల్లాలోని మదనపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో (జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి) లో గత 20 సంవత్సరాలుగా ఆసుపత్రిలో రోగులకు సేవలు అందిస్తున్న పారిశుద్ధ కార్మికులకు 50 సంవత్సరాలు పూర్తయిందని సాకుతో వారిని ఇంటికి పంపే నిబంధనలు తక్షణమే తొలగించి పారిశుధ్య కార్మికులను యధావిధిగా కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి పారిశుద్ధ కార్మికులతో వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో పారిశుద్ధ్య కార్మికులు లక్ష్మి పార్వతి, అలివేలు, కృష్ణ వేణి, చోటీమ, లలిత రాజేశ్వరి పాల్గొన్నారు

న్యూస్ రీల్

సాయిబాబా ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర- వీరబల్లి : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గుర్రప్పాగారిపల్లికి చెందిన హరిప్రసాద్ రాజు మరియు కుటుంబ సభ్యులచే అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంపీపీ ల సంఘం ఉపాధ్యక్షులు మరియు ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. అదే విధంగా శుక్రవారం శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బక్తాలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయాలను చేశారు.

ఘనంగా మహా చండీ హెూమం

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: మండలంలోని రంగసముద్రం పంచాయతీ విసనకర్ర వాండ్లపల్లి గ్రామంలో చండీయాగం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో దేవకీ వెంకటేష్, దేవకీ కల్పన వీరు సొంత నిధులతో గ్రామంలో నూతనంగా మారమ్మ, గంగమ్మ, ఎల్లమ్మకు నూతనంగా ఆలయ నిర్మించారు. 41 రోజులపాటు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం అమ్మ వాళ్లకు విశేషంగా పంచామృతాలతో విశేష ద్రవములతో అభిషేకం మహా చండీ హెూమం కలసస్థాపన, నవ కన్య పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజలు వేద పండితులు శ్రీకాంత్, సోమశేఖర్ స్వామి, దివ్య తేజస్వి స్వామి, సిద్ధార్థ స్వామి మంత్రోచ్చారణమధ్య జరిగాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.

రేణుక ఎల్లమ్మ తల్లికి
ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర - వీరబల్లి : మండలంలోని మట్లి పంచా యతీ పెద్దూరు కస్బాలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో గురువారం, శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు మరియు చెక్కభజన గేయాలతో కలివిపుగా అలరింపజేశారు. గామానికి చెందిన కొందరు సొంత నిధులతోనే ఆలయ అభివృద్ధి చేశారు. అదేవిధంగా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిరంతరం జరుగుతూనే ఉంటాయని వారు తెలిపారు.

వైభవంగా శ్రీ కొండ గంగమ్మ
ప్రధమ మహెూత్సవం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలం లోని పరిధిలోనే మల్లెపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న చెంచయ్య గారి పల్లె గ్రామంలో శ్రీ కొండ గంగమ్మ తల్లి ఆలయంలో 22 నుండి మూడో తేదీ వరకు అంగనంగా వైభవంగా ప్రారంభమయ్యాయి ప్రతిరోజు శ్రీ కొండ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అభిషేకాలు వివిధ కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం జరిగాయి, ఈ కార్యక్రమంలో మల్లెపల్లి ఉపసర్పంచ్ కొండారెడ్డి, నాగేశ్వర్ రెడ్డి పలువురు గ్రామ పెద్దలు గ్రామస్తులు మహిళలు ప్రత్యేకంగా పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

బోరెడ్డికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: మండల పరిధిలోని పెద్దన్న పాడు గ్రామానికి చెందిన వైసిపి విద్యార్థి విభాగం సీనియర్ నాయకులు బోరెడ్డిశ్రీకాంత్ రెడ్డిని స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు బో రెడ్డి కాలికి గాయమై శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న సుధీర్ రెడ్డి పెద్దనపాడు గ్రామానికి వెళ్లి శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించారు. ప్రమాద ఘటనకు దారి తీసిన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ మరికొన్ని రోజులు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకోవాలని బోరెడ్డికి సూచించారు. కాగా సుధీర్ వెంట జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, గ్రామ సర్పంచ్ సాంబశివారెడ్డి, వార్డు సభ్యులు నరేష్ రెడ్డి, వైసీపీకి చెందిన ఆర్ఎస్ షాహిద్, మాడిశెట్టి శివ, కెవి సుబ్బారెడ్డి, సత్తార్ ఉన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం: కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ కమీషనర్ మనోజ్ రెడ్డి, ప్రజా వైద్యాధికారి సౌదా గిరి రమేష్ లు శుక్రవారం నిర్వహించిన విజిట్ లో భాగంగా ఈస్ట్ జోన్ నందు సందర్శించారు. కమీషనర్ కడప మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులు నివాసం ఉంటున్న తిలక్ నగర్, అరుంధతి నగర్, స్కావెంజర్స్ కాలనీ నందు సందర్శించారు. అక్కడి ప్రజలతో మమేకమై వాళ్ళకి ఉన్న ప్రధాన సమస్యలని అడిగి తెలుసుకున్నారు. వారికి ఉన్న సమస్యలో కాలువలు, రోడ్స్ ఇంకా నీటి సమస్యలు ఉన్నాయని చెప్పగా కమీషనర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకి తగిన ఆదేశాలు ఇచ్చారు. అరుంధతి నగర్‌లో ప్రజలకి పెద్ద కాలువకి ఫెన్సింగ్ అవసరం అని అడగ్గా సంబంధిత అధికారికి ఆదేశాలు ఇచ్చారు. స్కావెంజర్స్ కాలనీలో ఉన్న ప్రజలకి వీధి లైట్స్ సమస్య ఉండగా అత్యంత త్వరగా లైట్స్ వేసేలాగా చర్యలు తీసుకోవాలని అధికారులకి ఆదేశాలు ఇచ్చారు.

ఎమ్మెల్సీ గోవిందరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి "సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్"గా నియమితులైన సందర్భంగా పోరుమామిళ్ల మండలం నాయకులు కలిసి ఎమ్మెల్సీని పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చి త్తా రవిప్రకాశ్ రెడ్డి, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చా పాటి లక్ష్మీనారాయణ, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, ఎంపీటీసీ చంద్రాయుడు, పార్టీ నాయకులు జగన్మోహన్ ఆచా రి, వెల్డింగ్ బాలుడు, ప్రధాన కార్యదర్శి సిద్ధమూర్తి రాజారెడ్డి, యూత్ లీడర్ చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన చామర్తి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ చామర్తి జగన్మోహన్ రాజు శుక్రవారం కలెక్టరేట్లో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు విషయాలు కలెక్టర్ తో చర్చించారు.

పీ-4 స్టార్టప్ సెంటర్ నిర్మాణ పనులన పరిశీలన

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: స్థానిక ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో పీఈబీ టెక్నాలజీ ఆధారంగా చేపడుతున్న స్టార్ట్ అప్ కడప ఎంట్రప్రెన్యూర్షిప్ సెంటర్ నిర్మాణ బేస్మెంట్ పనులను శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. పిడి హౌసింగ్ రాజారత్నంను పనుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన పలు సూచనలు చేశారు. పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

శిల్పారామంలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

- ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: దుర్గాష్టమి వేడుకల సందర్భంగా పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన వేడుకలు అందరిని ఆకట్టుకున్నాయి. దసరా ఉత్సవాల్లో భాగంగా పులివెందుల శిల్పారామంలో సెప్టెంబర్ 28, అక్టోబరు రెండు తేదీలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయని శిల్పారామం ప్రత్యేక అధికారి విశ్వనాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక పత్రిక ప్రకటనను విడుదల చేశారు.దసరా సంబరాల్లో భాగంగా దీక్ష ఈవెంట్స్ వారి సౌజన్యంతో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పిల్లలు, పెద్దలు ఆటపాటలతో ప్రాంగణమంతా సందడిగా మారింది. విద్యా దీపం మూవీ టీం ఎస్.కె మాస్టర్ వి.డి.ఎ.స్ డాన్స్ స్టూడియో, మాస్టర్ వినోద్ ధర్మవరం వారి చిన్నారులచే జానపద, సినీ నృత్యములు ప్రదర్శించబడును మరియు చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వినాయక వినాయక, వన్నెలాడి, అమ్మ వారి సాంగ్, గోదావరి గట్టుమీద, ఫోక్ సాంగ్, సీతారామ చరితం, నాద వినోదం, తది తెర పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం ఏఓ టి విశ్వనాథరెడ్డి పర్యవేక్షించారు. ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదించిన వైయస్ భారతి రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: కౌన్సిలర్ కోడి రమణ స్వగృహానికి శుక్రవారం వైఎస్ భారతి రెడ్డి విచ్చేశారు. కోడి రమణ,సతీమణి రాధాల కుమారుడు సోకే వంశీ, శశికళల వివాహం జరిగిన సందర్భంలో వివాహ వేడుకలకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతారని ఆశించారు. అయితే శుక్రవారం వైయస్ భారతి రెడ్డి తండ్రి వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని వర్ధంతి వేడుకలువర్ధంతి వేడుకలను ముగించుకుని భారతి రెడ్డి ఆమె సోదరుడు ఈసీ దినేష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మ లు కోడి రమణ నివాసానికి వెళ్లి నూతన వధూవరులకు ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో, వీధిలోని ప్రజలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అట్లూరు: వైసీపీ కార్యకర్తలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ అన్నారు. శుక్రవారం డిజిటక్ బుక్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పరిపాలనా వదిలేసి రెడ్ బుక్‌తో పరిపాలన చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరుల ఆస్తులు ధ్వంసం చేయడంతో పాటు, అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడం వంటి దుర్మార్గాలు కూటమి ప్రభుత్వం చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వ అరాచకాలను, కార్యకర్తల ఇబ్బంది గమనించిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కార్యకర్తలను ఆదుకోవడానికి, భరోసా ఇవ్వడానికి జగనన్న డిజిటల్ బుక్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. బూత్ కన్వీనర్ల నియోజకవర్గ అధ్యక్షులు రమణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు బాలముని రెడ్డి, మల్లికార్జున రెడ్డి, పెద్ద పోలిరెడ్డి, మాధవ రెడ్డి, జిల్లా కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, భాస్కర్ రెడ్డి, గజ్జల నరసా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన జడ్పిటిసి గజ్జల శృతి శీన్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కెవి.పల్లి జడ్పిటిసి గజ్జల శృతి శీన్ రెడ్డి కలిశారు ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో మండలంలోని పలు అంశాలను అలాగే పార్టీ బలోపేతం సుదీర్ఘ అంశాలపై చర్చించారు సుదీర్ఘ అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజల ఆకాంక్ష మేరకు రానున్నది వైసిపి ప్రభుత్వమేనని, అధికారంలోవచ్చిన వెంటనే ప్రధానమైన సమస్యలను ముందు పరిష్కరించి మండల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని అలాగే పార్టీ బలోపేతానికి గజ్జల శృతి శీను రెడ్డిలు కృషి చేయాలని ఉద్బోధించినట్లు తెలిపారు. అంతకుముందు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిగజ్జల శృతి శీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైసిపి నేతలు శ్రేణులు నాయకులు, కార్యకర్తలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా సత్కరించారు.

జీఎస్టీ తగ్గింపుతో రైతులకు బహుళ ప్రయోజనాలు

- జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

విశాలాంధ్ర-రాజంపేట: జీఎస్టీ తగ్గింపుతో రైతులకు బహుళ ప్రయోజనాలు చేకూరుతున్నాయని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో జి ఎస్ టీ 2.0, సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై ట్రాక్టర్ మరియు వ్యవసాయ పరికరాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్ భావన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు పై ప్రతి ఇంటికి తెలియజేయాలని, జీఎస్టీ తగ్గింపుతో రైతులు ఈ ట్రాక్టర్లు మరియు ఇతర పరికరాలపై డబ్బులు ఆలా చేసుకోవచ్చునని తెలిపారు. గతంలో ఉన్న 12 శాతం జీఎస్టీ నుండి ఐదు శాతం తగ్గింపు ను ప్రతి రైతు తెలుసుకొని అవగాహన కలిగి, లబ్ది పొందాల అన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. అనంతరం నూతన జిఎస్టి ధరలతో కొనుగోలు చేసిన ఈ ట్రాక్టర్ ను వారు ప్రారంభోత్సవం చేశారు. తహసిల్దార్ పీర్ మున్నిసా, ఎంపీడీవో వరప్రసాద్, జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి, రాజంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు శివశంకర్, వ్యవసాయ శాఖ అధికారి నాగలక్ష్మి, ఊటుకూరు గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట శ్రీకాంత్, ఉద్యాన శాఖ అధికారి సునీల్, బి టి ఎం సుబ్రహ్మణ్యం, విఏఏలు ప్రియాంక, వంశీకృష్ణ, వి హెచ్ ఏ మల్లిక, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలంలోని డాల్ఫిన్ డేల్ హైస్కూల్‌లో 2004-05 విద్యా సంవత్సరంలో 10 తరగతి చదివిన విద్యార్దిని విద్యార్థులు 19 సంవత్సరాల తరువాత విజయ దశమి పండుగను పురస్కరించుకుని శ్రీగంగమ్మతల్లి బత్యాలభవన్‌లో ఆనందంగా కలుసుకున్నారు. అలనాటి చిలిపి కుశల ప్రశ్నలు వేసుకుని అనందంతో ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. విద్యార్దులందరిని ఒక చోటికి రప్పించిన ఆర్గనైజర్లు హరీష్,నరేష్,సింధూ, గౌతమి ల కృషి మరవలేనిదని బ్యాంకు మేనేజర్ ఎడికి శ్రీకాంత్ కొనియాడారు. తిరుపతి, గుంటూరు, చెన్నై, ముంబాయి,సౌది అరేబియా, సింగపూర్ తదితర ప్రాంతాలలో వివిధ ఉద్యోగాలలో స్థిరపడి విజయ దశమి పండుగకు జన్మస్థలాలకు వచ్చి కలుకున్నారు.

విదేశీ ఉత్పత్తులు వద్దు, స్వదేశీ ఉత్పత్తులనే వాడాలి

- బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు సుష్మ

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ఆత్మ నిర్భర్ భారత్ అభియాన్"స్వదేశీ ఉద్యమ " కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వేంపల్లి గ్రామంలో బి.జె.పి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు సుష్మ స్థానిక ప్రజలతో కలిసి "ఇంటింట స్వదేశీ" కార్యక్రమం చేయటం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడంతోపాటు ఉత్పాదకులను ఆర్థికంగా స్వావలంబనను సాధించడమే లక్ష్యం అని తెలిపారు. మహాత్మా గాంధీ గారు ఈ స్వదేశీ ఉద్యమాన్ని భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక కీలకమైన భాగంగా నడిపించారని తెలిపారు. గాంధీ గారు స్వాతంత్ర్య ఉద్యమంలో చెప్పినటువంటి విదేశీ వస్తువుల బహిష్కరణ, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలన్న లక్ష్యాన్ని అటు కేంద్రంలో మోడీ గారు ఇటు రాష్ట్రం లో చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారు మరింత ముందుకు తీసుకుపోయేలా కృషి చేస్తున్నారన్నారు. అమెరికా వంటి దేశాలు మల్టీ లాటరల్ ట్రేడ్ అగ్రిమెంట్ పేరుతో భారత్ పై అధిక పన్నులు విధించాయన్నారు. దీనివల్ల భారతదేశానికి తాత్కాలికంగా కొంచెం ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నది వాస్తవం. దీనిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దూర దృష్టితో ఆలోచించి స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇచ్చి , స్థానికంగా ఉన్నటువంటి కళాకారులని, రైతులని, స్థానిక పరిశ్రమలని ప్రోత్సహించటం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగు పడి ప్రజలు మరింత ఆర్థిక స్వేచ్ఛ పొందుతారని తెలిపారు. ఈ స్వదేశీ ఉద్యమ కార్యక్రమానికి ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ఇంటింటా స్వదేశీ ఊరంతా స్వదేశీ అని తెలుపుతూ, వేంపల్లి చాకలి వీధి ప్రజలతో కలిసి స్వదేశీ సంకల్ప ప్రమాణం చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ మండలాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, కొండల శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.